RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 14 అక్టోబర్ 2025 మంగళవారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:113

# సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి సీఎం



వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముగిసిన సీఎం సమీక్ష.
సమీక్షలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించిన సీఎం

పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించిన సీఎం

హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలి

విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్ కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలి

విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలి

హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలి.

మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్ లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను అప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలి.

ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలి

విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలి

ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ తో లింక్ చేయాలి.

తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలి

రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్ లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించిన సీఎం

## భూముల ధరలకు రెక్కలు

వార్తా 5 లో

## రూ.251 కోట్లతో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి.

శాశ్వత అభివృద్ధి పనుల ద్వారా భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.
వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

వార్తా 2 లో




# కాంగ్రెస్ కార్యకర్తలతో బస్తీబాట వివిధ కార్యక్రమంలో పాల్గొన్న నవీన్ యాదవ్



**జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి) అక్టోబర్ 13** ఎల్లారెడ్డి గూడ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బస్తీ పెద్దలను.. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను.. లీడర్లను..ప్రత్యక్షంగా కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా స్థానిక ముఖ్య నాయకులు..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. కార్యకర్తలు..తదితరులు.. పాల్గొన్నారు



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉత్తర భారతీయుల వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తగా పార్టీలో చేరిన సభ్యులను ఆహ్వానించి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



నవీన్ యాదవ్ మాట్లాడుతూ, ఉత్తర భారతీయుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, జూబ్లీహిల్స్ లో అందరికీ సమాన హక్కులు, అభివృద్ధి అవకాశాలు కల్పించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉత్తర భారతీయుల సంఘు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ఇవాళ రహీమత్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శ్రీ సి.ఎన్.రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ కి తన పూర్తి మద్దతు ప్రకటించిన సి.ఎన్.రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి తాము కృషి చేస్తామని తెలిపారు..నవీన్ యాదవ్ కూడా సి.ఎన్.రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




రహమత్ నగర్ సిక్కుల ప్రధాన గురువులు గురు రాందాస్ జి మహారాజ్ 491 వ జయంతి వేడుకలలో భాగంగా నేడు రహిమత్ నగర్ డివిజన్ నుంచి యూసుఫ్ గూడా చెక్ పోస్ట్ వరకు గురు రాందాస్ ర్యాలీని నిర్వహించారు.. ఈ ర్యాలీలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ పాల్గొని.. గురు రాందాస్ రాంజీ ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.. భక్తులు.. తదితరులు..పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో గులాబీ జెండా రెపరెపలాడాలి కేటీఆర్



హమత్ నగర్ లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ భారాస విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్

మీ కసి, పట్టుదల, తపన బీఆర్ఎస్ విజయానికి నాంది కావాలి

మన రక్తంలోనే పోరాటం ఉంది... మొక్కవోని ధైర్యంతో ఉన్నాం

మన కుటుంబంలో ఒకరు మాగంటి గోపీనాథ్ చిన్నవయసులోనే కన్నుమూయడం బాధాకరం

ఆడబిడ్డలకు చిరు కానుకలు ఇస్తూ ఆదుకున్న మాగంటి గోపీనాథ్

ఆ కుటుంబానికి అండగా ఉన్నామని ధైర్యం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిదీ

కాంగ్రెస్ పాలనపై ఆగ్రహంతో ఉన్నవారు... రేవంత్‌రెడ్డిని తెలుగు భాషలో తిట్టరాని తిట్లు తిడుతున్నారు

ధోకా తిన్న తెలంగాణకు ఇవాళ మోకా వచ్చింది

ప్రతి ఇంటికి వెళ్లి నిజం చెప్పాలి... గులాబీ జెండా రెపరెపలాడాలి

కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసపోయిన ప్రతి ఒక్కరినీ కలిసి బాకీ కార్డులు పంచాలి

ప్రతి ఇంటికీ కాంగ్రెస్ బాకీ పడ్డ విషయాలను వివరించాలి

నెలకు రూ.2వేల చొప్పున వృద్ధులకు రూ.48వేల రూపాయలు

పెళ్లి అయిన కోటి 67వేల ఆడబిడ్డలకు తులం బంగారం రావాలి మహాలక్ష్మి కింద మహిళలకు రూ.40వేలు బాకీ ఉన్నారు

బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా రావడం లేదు

ఇవాళ ఉప ఎన్నికలు కారు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్నాయి

కారు రావాలంటే మాగంటి సునీతా గోపీనాథ్ గెలవాలి 2 లక్షల ఉద్యోగాల్లో కనీసం 5 శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు



మోసపోయిన అన్నాచెల్లెళ్లు జూబ్లీహిల్స్ వైపే చూస్తున్నారు ఆటో డ్రైవర్లు మొదలుకొని బస్ డ్రైవర్ల అందరి చూపు జూబ్లీహిల్స్ వైపే

ఆటోడ్రైవర్లకు సంక్షేమ బోర్డులు పెడతామని ఇంతవరకూ అతీగతీ లేదు

అత్తలు, కోడళ్లు, ఆడపిల్లలు, గర్భిణిలు, బాలింతలను మోసం చేసింది కాంగ్రెస్

గత ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఒక్క సీటు ఇవ్వకుండా కేసీఆర్‌కు అండగా నిలిచారు

కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోయింండ్రు ప్రజలు

ఇందిరమ్మ రాజ్యమంటే ఇల్లు కూలగొట్టడమా?

ఎంతో మంది నిరుపేద, గరీబోళ్లను రోడ్లపైకి చేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు కళ్లు బైర్లు కమ్మేలా కొడితేనే 6 గ్యారంటీలు వస్తాయి

కాంగ్రెస్ గెలిస్తే ఏమీ ఇవ్వకున్నా గెలిచామని.. నాకే వేస్తున్నారని రేవంత్ అనుకుంటాడు

నెల రోజులు గట్టిగా కొట్లాడుదాం...

గలీజ్ మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని ఎక్కడా చూల్లేదు

నీ గుడ్లు పీకి గోటీలాడుతా.. పేగులు తీసి మెడలో వేసుకుంటానంటాడు

హామీలపై ప్రశ్నిస్తే లంకెబిందెలు ఉంటాయనుకున్నానని అంటాడు

లంకెబిందెల కోసం ఎవరు తిరుగుతారో మీకు తెలుసు

ఎన్నడూ ఇంత దివాళాకోరు మాటలు ఏ ముఖ్యమంత్రీ మాట్లాడలేదు

అప్పు కోసం వెళితే దొంగలెక్క చూస్తున్నారని అంటున్నాడు. అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని చెబుతున్నాడు

పోయినసారి అజారుద్దీన్ పోటీ చేశారు.. టికెట్ అడుగుతారని ఎమ్మెల్సీ ఇచ్చి

కోర్టులో నిలబడదని తెలిసీ షేక్‌పేట్ వద్ద ఖబ్రస్థాన్‌కు జాగా ఇచ్చారు

జూబ్లీహిల్స్‌లో కొట్టే దెబ్బకు ఢిల్లీలో అధిష్టానం అదిరిపడాలి

కేసీఆర్ ఉన్నప్పుడు నల్లా బిల్లులు రాలేదని...

కాంగ్రెస్ ప్రభుత్వం ముక్కుపిండి బిల్లులు వసూలు చేస్తున్నారని అంటున్నారు

ఒకే ఇంటిలో 43 దొంగ ఓట్లు రాయించిండ్రు

మొత్తం కలిపి వేల సంఖ్యలో దొంగ ఓట్లు నమోదు చేయించిండ్రు

నెల రోజులపాటుఇంటింటికీ బాకీ కార్డు పట్టుకుని వెళ్లాలి దొంగ ఓట్లు పడకుండా అందరినీ ఓట్లు వేసేలా మోటివేట్ చేయాలి రాబోవు నెల రోజులపాటుకాంగ్రెస్‌పైవ్యతిరేకత పూర్తిస్థాయిలో... ఓట్ల రూపంలో పడాలని కోరుతున్నా

ప్రజాబలం

14 అక్టోబర్ 2025 మంగళవారం

# కూలుతున్న ప్రపంచాల నైరాశ్యం

ప్రపంచం ఇక అంతాన్ని సమీపించింది. కానీ ఆ అంతం ఒక అగ్ని వర్షం గానో, జల ప్రళయం గానో ఒక్క పెట్టున వచ్చిపడేది కాదు. ఒక నైతిక పతనంగా, భౌతిక క్షయంగా, అతిమెల్లగా దాపురిస్తుంది. %–% ఇదీ లాస్లో క్రస్నహొర్కాయ్ నవలల్లోని వాతావరణం. అతని తొలి రెండు ప్రసిద్ధ నవలల్లోనూ ప్రపంచం ఇక రేపో మాపో అంతం కాబోతుందన్న గుబులు ఉంటుంది. ఆ అంతానికి కారణం ఏమిటన్నది స్పష్టంగా వ్యక్తం కాదు. కానీ నవలల్లోని పాత్రలన్నీ ఆ సమీపిస్తున్న అంతాన్ని నిశ్శబ్దంగా ఒప్పుకున్నట్టే ప్రవర్తిస్తాయి. చుట్టూ క్రమంగా శిథిలమై కూలుతున్న ప్రపంచాల మధ్య తమని కాపాడే ఆశ కోసం ఎదురు చూస్తుంటాయి. ఆ ఆశ ఎప్పటికీ రాదు. ఒక్కోసారి ఎవరో రాబోయే మనిషి తమని కాపాడతాడన్న ఎదురుచూపు ఉంటుంది. కానీ ఆ వచ్చిన మనిషి తన కోసం ఎదురుచూస్తున్న వాళ్ళని మోసం చేసి వెళ్ళిపోతాడు.

లాస్లో క్రస్నహొర్కాయ్ కు ఇలాంటి ఇతివృత్తాలను సరఫరా చేసింది అతని స్వదేశమైన హంగరీలో ఆనాటి రాజకీయ వాతావరణమే అనుకోవచ్చు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత హంగరీ సోవియట్ రష్యా అధీనం లోని ఒక దేశంగా మారింది. స్టాలిన్ అదుపాజ్ఞల కింద హంగరీలో కూడా కమ్యూనిస్ట్ పాలన మొదలైంది. స్టాలిన్ చనిపోయాకా 1956లో హంగరీలో రష్యన్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఒక ఉద్యమం మొదలైనప్పటికీ, రష్యా దాన్ని యుద్ధటాంకులతో హింసాత్మకంగా అణచివేసింది. ఆ తర్వాత ఇక 1989 దాకా హంగరీలో కమ్యూనిస్టు పాలనే కొనసాగింది. ఈ కాలమంతా ప్రజల సామాజిక జీవితం భయం, అణచివేతల మధ్య గడిచింది. 1960ల నుంచి క్రమంగా హంగరీపై రష్యా అదుపు తగ్గించుకుంటూ వచ్చినా, ప్రజలకు స్వేచ్ఛ మాత్రం పరిమితమే. లాస్లో క్రస్నహొర్కాయ్ బాల్యం, యవ్వనం అంతా ఈ వాతావరణంలోనే గడిచింది. 1989లో తన 35 ఏళ్ళ వయస్సులో కమ్యూనిస్టు పాలన ముగిసిన సందర్భాన్ని తలచుకుంటూ, "ఆ రాజకీయ స్వేచ్ఛ నమ్మశక్యం కాని విషయంలా అనిపించింది," అంటాడు లాస్లో.??? "అప్పటి దాకా అదో కాలం కదలని సమాజం. పరిస్థితులు ఎప్పటికైనా మారతాయన్న ఆశలేకుండా చేశారు పాలకులు. ఎప్పుడూ అదే బూడిదరంగు ఆకాశం, కళా కాంతుల్లేని చెట్లు, పార్కులు, వీధులు, భవనాలు, నగరాలు. చవక బార్లు, పేదరికం, మాటపై నిషేధం. మార్క్సిజంపై నమ్మకం కోల్పోయిన తొలి తరం మాది," అంటాడు.

లాస్లో క్రస్నహొర్కాయ్ 1954లో జ్యులా పట్టణంలో పుట్టాడు. అతని అసలు ఇంటి పేరు 'కొరీన్'. కానీ అంతకుముందు హిట్లర్ చెలరేగిన కాలంలో తమని యూదులుగా పట్టించి వేసే ప్రమాదం ఉన్న ఆ ఇంటి పేరును లాస్లో తాతయ్య 'క్రస్నహొర్కాయ్'గా మార్చాడు. (అది హంగరీలో ఒక పాత కోట పేరు.) తనకు యూదు మూలాలు ఉన్నాయన్న సంగతి లాస్లోకి కూడా పదకొండేళ్ల వయసు వచ్చే దాకా తెలియదు.

పంతొమ్మిదేళ్ళ వయసులో%–% నిర్బంధ మిలటరీ పని నుంచి తప్పించుకోవాలని కొంతా, దాస్తవిస్కీ లాంటి పంతొమ్మిదో శతాబ్దం రష్యన్ రచయితల ప్రభావంతో కొంతా%–% లాస్లో క్రస్నహొర్కాయ్ ఇల్లు వదలి పేద ప్రజల మధ్యకు వెళ్ళి చిన్నా చితకా ఉద్యోగాలు చేయటం మొదలుపెట్టాడు. గనుల్లో కూలీ పని నుంచి డైరీ ఫార్మ్‌లో నైట్ వాచ్‌మన్ పని దాకా రకరకాల ఉద్యోగాలు చేస్తూ హంగరీ అంతా దేశదిమ్మరిలా తిరిగాడు. రాత్రిపూట డైరీ ఫార్మ్‌లో వందలాది ఆవులకు కాపలా కాస్తూనే తన తొలి నవల 'సాటాన్‌టాంగో' (%య్ఘుతృఘుఅస్త్రశీ%) రాశాడు. వర్షపు బురద నిండిన వీధులూ, కూలిపోతున్న ఇళ్లూ, ఏదీ పండని సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు, పాడైపోయిన మిల్లులు, పేద జనం మసిలే ఇరుకుబార్లు... ఇదీ నవలకు నేపథ్యం. (ఈ నవలను దర్శకుడు బేలా టార్ 1994లో ఏకంగా ఏడున్నర గంటల సినిమాగా తీశాడు!)

లాస్లో అంత సులువుగా చదివించే రచయిత కాదు. అతని నవలల్లోని పాత్రలు కదలని కాలంలో చిక్కుకుపోయి ఉన్నట్టు గానే, వాటిని చదివే పాఠకుడు కూడా ఆ ఎడతెగని వాక్యాల వరద మధ్య చిక్కుకుపోతాడు. వేగంగా కదులుతూ కూడా ఎటూ పోని లాస్లో వాక్యాలు చాలా పొడవుగా ఉంటాయి. పేరాల విభజన లేకుండా, ఫుల్‌స్టాపులు కూడా లేకుండా పేజీలకు పేజీలు కొనసాగుతాయి. "ఫుల్‌స్టాప్ అవసరం ఉన్నది దేవుడు ఒక్కడికే. అంతా ముగిసే అంతంలో ఒక ఫుల్‌స్టాప్ వాడతాడు తప్పకుండా," అంటాడు. ఆయన ప్రసిద్ధ నవల 'సాటన్‌టాంగో'లో మొదటి వాక్యమే ఆరు పేజీల పాటు ఏ ఫుల్‌స్టాప్ లేకుండా కొనసాగుతుంది! "ఒక స్నేహితుడితో పాటూ కూర్చుని రాత్రి పూటంతా మేల్కొని మన జీవితంలో ఎంతో ముఖ్యమైన విషయాన్ని అతనికి అర్థమయ్యేలా చెబుతున్నప్పుడు, మన మాటలకి ఫుల్‌స్టాపులూ కామాలూ అవసరం లేదు. మాట్లాడేందుకు ఊపిరీ, మాటల్లో లయా మాత్రమే కావాలి. నేను ఫుల్‌స్టాపులు తక్కువ వాడాలనీ, పొడవాటి వాక్యాలు మాత్రమే రాయాలనీ ఏమీ నియమం లాగ పెట్టుకోలేదు. పాఠకుడిని చేరువ చేసుకుని అతన్ని కన్విన్స్ చేయటానికి కథ చెప్తున్నప్పుడు నాకు ఆ లయా, ఆ రాగం, అలాంటి వాక్య నిర్మాణం సహజంగా వచ్చేశాయి," అంటాడు.

యవ్వనంలో తన చుట్టూ చవి చూసిన రాజకీయమైన ఉక్కపోత లాస్లో రచనల ఇతివృత్తాలను, శైలిని నిర్దేశించింది. అయితే అతను తన రచనలను నిరంకుశ రాజకీయ వ్యవస్థలపై ఎక్కుపెట్టలేదు. అలాంటి వ్యవస్థల కింద సమాజం క్రమ క్రమంగా క్షీణించే తీరుపై ఎక్కువ దృష్టిపెట్టాడు. ఇక అంత్య దశకు వచ్చేసిన ప్రపంచం ఏదో మహా విపత్తు వైపు క్రమంగా జారుతున్న వాతావరణం అతని నవలల నిండా పరుచుకుని ఉంటుంది. "మనం ఏ మహా ప్రళయం (%ఘుజాశీఃఘ్రీఎజూంవ%) కోసమూ ఎదురు చూడనక్కర్లేదు. ఎందుకంటే మనం మహా ప్రళయం లోనే జీవిస్తున్నాం," అంటాడు. ఈ విపత్తు నుంచి తప్పించుకునేందుకు మనుషులు దేని మీద ఆశపెట్టుకున్నా అది చివరకు వాళ్ళని మోసమే చేస్తుంది. కానీ లాస్లో దృష్టిలో ఆశ ఎంత నిష్ఫలమైనప్పటికీ అది ఎంతో అవసరం కూడా. అలాంటి ఆశను ప్రజల నుంచి లాక్కోవటం కళ చేయాల్సిన పని కాదంటాడు. "మానవ జీవిత నైరాశ్యాన్ని ఉన్నది ఉన్నట్టు చూపిస్తానే కానీ మనుషుల నుంచి ఆశను లాగేసుకోవటం నా ఉద్దేశం కాదు," అంటాడు. ఈ ఏడాది నోబెల్ సాహిత్య బహుమతిని లాస్లో క్రస్నహొర్కాయ్‌కు ప్రకటిస్తూ, "ప్రపంచం అంతం కానున్నదనే భయావహ వాతావరణం మధ్య కళని శక్తివంతంగా నిలబెట్టిన అతని దార్శనిక రచనలకు ఈ బహుమతిని ఇస్తున్నాం," అంది నోబెల్ కమిటీ. ఈ సందర్భంగా అతని స్పందన కోరుతూ ఒక విలేకరి, "మీ రచనల్ని నడిపించేది ఏమిటి?" అని అడిగితే, "అక్కసు" (%ఎ్‌వతీఅవం%) అని జవాబు ఇచ్చాడు లాస్లో. "ఇప్పుడు ప్రపంచం ఏ పరిస్థితిలో ఉందో చూస్తే బాధ కలుగుతుంది. అదే నా రచనలకి లోతైన ప్రేరణ," అన్నాడు.

# రూ.251 కోట్లతో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా బలం) అక్టోబర్ 13 :** అశేష భక్తుల కొంగుబంగారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వం 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు వరంగల్ ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

సోమవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 54 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్
పార్లమెంటు సభ్యులు గార్లకు
జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,
ఎస్.పి. శబరిష్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.

అనంతర మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనిచేసి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర పునరుద్ధరణ అభివృద్ధి పనుల పర్యవేక్షణను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందించడం జరిగిందని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇన్చార్జ్ మంత్రివర్యులు అమ్మవార్ల పై ఉన్న భక్తి తో ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా అమ్మ వాళ్ళ దర్శనం జరగాలని మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ జాతర ప్రాముఖ్యత ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందాలని ఉద్దేశంతో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఇన్చార్జ్ మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మేడారం సమ్మక్క సారమ్మ దేవతల సందర్శనార్థం భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతూ వస్తుందని, అభివృద్ధి పనులు అత్యంత వేగంగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఒకే సమయంలో గుడి నిర్మాణం, అదేవిధంగా జాతర పనుల నిర్వహణ చేయాల్సి ఉంటుందని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని, పనుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, గద్దెల విస్తరణ లో భాగంగా గ్రామస్తులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లేదని గతంలో అధికారులు దూర దృష్టి లేకపోవడంతో గద్దెల ప్రాంగణంలోనే అన్ని నిర్మాణాలను చేపట్టారని వాటి ద్వారా ఇప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా అధికారులు అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులను పూర్తిచేయాలని అన్నారు.

ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గతంలో మేడారం జంపన్న వాగుపై వంతెన నిర్మాణం కేవలం 45 రోజులలో పూర్తి చేయడం జరిగిందని అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతర పనులను నిరంతరం పర్యవేక్షించడం చాలా సంతోషంగా ఉందని మంత్రులు చేసిన సూచనలను అధికారులు తూచా తప్పకుండా పాటిస్తూ జాతర వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలని తెలిపారు.

అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ....

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2026 జనవరిలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు.

శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలను కోట్లాదిమంది భక్తులు తమ ఇలా వేల్పులుగా పూజిస్తారని దేవతల సందర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని విధాలుగా ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అత్యంత దగ్గరగా అమ్మవార్లను దర్శించుకోవడం కోసం కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.

మహా జాతర సమీపిస్తున్న నేపథ్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను 90 రోజులలో పూర్తిచేయాలని ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని మేడారం అభివృద్ధి పనుల పురోగతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా ఇన్చార్జ్, స్థానిక మంత్రి, జిల్లా అధికారుల నుంచి తెలుసుకుంటున్నారని తెలిపారు.

పునరుద్ధరణ పనుల పర్యవేక్షణలో భాగంగానే ఇక్కడ జరుగుతున్న పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం జరిగిందని కొన్ని విషయాలలో అధికారులకు తగు సూచనలు కూడా చేశామని పేర్కొన్నారు.

ఈ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర కేవలం రెండు సంవత్సరాలకు ఒకసారి జరిపే జాతర కాకుండా నిరంతరం భక్తులు అమ్మవార్ల సందర్శనార్థం వస్తున్నారని భక్తుల ప్రయోజనాలు అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం మేడారం ప్రాంతాన్ని శాశ్వత అభివృద్ధి చేయాలని దృఢంగా నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

ఇప్పటికే గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం కోసం 101 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మరో 71 కోట్ల రూపాయల పనుల కోసం టెండర్లు పిలిచామని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా స్థానిక ఆడబిడ్డలు సమ్మక్క సారలమ్మ సహాయంతో వారి సహకారాలతో విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు.

2024 లో జరిగిన జాతరకు విచ్చేసిన భక్తుల సంఖ్య కంటే 2026 జనవరిలో జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వారి అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

అనంతరం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, మహబూబాబాద్ ఎం.పి. బలరాం నాయక్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.పి. శబరిష్, ఐటీడీఏ పి.ఓ. చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జూబ్లిహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల ఫోటోలు

**జూబ్లిహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల**

**షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయంలోనీ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం**

**21వరకు నామినేషన్ల స్వీకరణ**

**22న నామినేషన్ల పరిశీలన, 24 వ తేదీ ఉప సంహరణ గడువు**

**వచ్చే నెల 11న పోలింగ్, 14న కౌంటింగ్**








**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ఉపాధ్యాక్షులు ఎస్.ధన్‌రాజ్ నివాసంలో ఘనంంగా జన్మదిన వేడుకలు .ఈ కార్యాక్రమంలో టీ.సతీష్,వినోద్ గుప్తా,నరేష్‌పటేల్,ఆకాష్‌సింగ్, యోగేష్ యాదవ్, బుగ్గా వెంకటేష్,కరణ్,ప్రసాద్,సంతోష్ తదితరులు పాల్గోన్నారు.ఈ సందర్భంగా ఎస్.ధన్‌రాజ్ మాట్లాడుతూ నాజన్మదిన వేడుకలకు విచ్చేసిన ఫోన్ ,వాట్సాప్ ,ఫేస్‌బుక్ తదితర మాద్యామాల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అందరికి పేరేపేరున ధన్యవాదాలు తెలియజేశారు.

# కూటమిలో మద్యం ప్రకంపనలు

తిరుపతి,అక్టోబరు 12 ఏపీలో నకిలీ మద్యం ప్రకంపనలు సృష్టించింది. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం శిబిరం వెలుగులోకి వచ్చింది. ఎక్సైజ్ అధికారుల తనిఖీలో బయటపడింది. ఈ నకిలీ మద్యం తయారీలో సంబంధం ఉన్నట్టు ఆరోపణలు రావడంతో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి పై పార్టీ వేటు వేసింది. మరో నేతపై కూడా టిడిపి హై కమాండ్ చర్యలు తీసుకుంది. అయితే దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. అయితే నకిలీ మద్యం పై ఆరోపణలు వచ్చిన వెంటనే తాము చర్యలు తీసుకున్నామని.. ఈ నిందితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో ముందస్తు ఒప్పందం కుదిరింది అన్న అనుమానాలు ఉన్నాయి. అయితే ఇవేవీ పట్టించుకోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే పనిగా ప్రచారం చేస్తోంది. అయితే దీనిపై కేవలం టిడిపి నేతలు కౌంటర్ ఇస్తున్నారు. బిజెపితో పాటు జనసేన నేతలు స్పందించకపోవడం కూటమిలో ఉన్న గ్యాప్ ను తెలియజేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది మూడు పార్టీల మధ్య సమన్వయం బాగానే నడిచింది. ఇది ఉమ్మడి ప్రభుత్వం కావడంతో ఏ పార్టీపై రాజకీయంగా విమర్శలు వచ్చినా.. తిప్పి కొట్టాల్సిన అవసరం మూడు పార్టీలపై ఉంది. గతంలో చాలా పరిణామాల విషయంలో మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగాయి. కానీ ఇప్పుడు నకిలీ మద్యం వ్యవహారంలో మాత్రం తెలుగుదేశం పార్టీని టార్గెట్ చేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ దానిని అడ్డుకోవడంలో కేవలం తెలుగుదేశం మాత్రమే ముందుంటోంది. ఈ విషయంలో బిజెపితో పాటు జనసేన నేతలు పెద్దగా కలుగజేసుకోవడం లేదు. దీనిని ఛాన్స్ గా తీసుకుంటోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అదే పనిగా టిడిపి పై వ్యతిరేక ప్రచారం చేస్తోంది కూటమి మరో 15 ఏళ్ల పాటు కొనసాగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలంగా కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. కూటమిలో తాము ఉన్నామన్న విషయాన్ని మూడు పార్టీలు మరిచిపోతున్నాయి. ఆ పార్టీపై ఆరోపణలు వచ్చాయి కదా.. తామెందుకు స్పందించాలన్న రీతిలో జనసేనతో పాటు బిజెపి నేతలు ఉన్నారు. నకిలీ మద్యం వ్యవహారంలో టిడిపి నేతల పేర్లు బయటకు వచ్చాయి. వారిపై చర్యలు తీసుకుంది పార్టీ నాయకత్వం. గత వైసిపి ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు భిన్నంగా చంద్రబాబు ముందుగానే చర్యలకు ఉపక్రమించారు. కానీ ఎందుకో ఈ విషయంలో జనసేనతో పాటు బిజెపి నుంచి సహాయ నిరాకరణ ఎదుర్కొంటోంది తెలుగుదేశం పార్టీ. ఇలానే ముందుకు సాగితే కూటమిలో ఇబ్బందికర పరిస్థితులు రావడం ఖాయం.

రిమాండ్ రిపోర్ట్ లో సంచలన విషయాలు

నకిలీ మద్యం కేసు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు ప్రస్తావించారు పోలీసులు. కల్తీ మద్యం కేసులో కింగ్ పిన్ జనార్ధన్ రావు 2012 నుండి లిక్కర్ వ్యాపారం ప్రారంభించారు. ఒబెఖీ బార్ ను నిర్వహిస్తున్నారు. లాభాలు వస్తున్న సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో హైవే మీద ఉన్న ఒబెఖీ బార్ ఇతర ప్రదేశానికి మార్చారు. వ్యాపారంలో పోటీ పెరగడం, దీనికి కరోనా తోడవడంతో 2021 వరకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. 2021 నుండి నకిలీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించారు. మొట్టమొదటిగా హైదరాబాద్ నిజాంపేటలో ఒక గది అద్దెకి తీసుకొని కల్తీ మద్యం తయారీ చేశారు. మద్యాన్ని 35 లీటర్ల ప్లాస్టిక్ డబ్బాలో నింపి.. నకిలీ ఇన్వాయిస్ లతో విజయవాడ ఇబ్రహీంపట్నం పంపించే వాడు. అక్రమ మద్యం డబ్బాలపై ఫినాయిల్ స్టిక్కర్ వేసి ఆర్టీసీ కొరియర్ ద్వారా ఇబ్రహీంపట్నం చేరవేసే వాడు. ప్లాస్టిక్ డబ్బాల్లో మద్యం ఉన్నా ఎటువంటి అనుమానం తలెత్తేది కాదు. కేసులో ౦5 నిందితుడు హాజీ దాన్ని రిసీవ్ చేసుకునే వాడు. ఈ అక్రమ మద్యాన్ని లీటర్ బాటిల్ లో తన బార్ లో లూస్ విక్రయాలు చేయటం వల్ల పెద్దగా అనుమానం కలగలేదని రిమాండ్ రిపోర్టులో పొందుపరిచారు. 2022లో ఇ 7 పేరుతో మరో ఆరుగురితో కలిసి హైదరాబాద్ లో మరో కొత్త బార్ ప్రారంభించాడు జనార్ధన్. అక్కడి నుండి 35 లీటర్ల బాటిల్స్ లో అక్రమ మద్యం తీసుకొచ్చి ఇబ్రహీంపట్నం ఒబెఖీ బార్ లో అమ్మడం జరిగింది.

2023 జనవరిలో ఆరుగురు భాగస్వాములతో కలిసి గోవా వెళ్లాడు జనార్ధన్ రావు. గోవాలో తెలుగు వ్యక్తి (ఈ కేసులో ౦3) బాలాజీ లిక్కర్ స్టోర్ లో జనార్ధన్ కు పరిచయం ఏర్పడింది. అప్పటి నుండి ఇద్దరూ రెగ్యులర్ టచ్ లో ఉన్నారు. ఏపీ లో లిక్కర్ ధరలు ఎక్కువగా ఉండడంతో గోవా నుండి ఖరీదైన లిక్కర్ బ్రాండ్ కొనుగోలు చేస్తున్నారని జనార్ధన్ కు చెప్పాడు బాలాజీ. గోవాలో దొరుకుతున్న ఖరీదైన మద్యం మాదిరి నకిలీ మద్యాన్ని ఏపీకి పంపిస్తానని జనార్ధన్ కు ప్రతిపాదించాడు బాలాజీ.డిస్టలరీస్ తో బాలాజీకున్న పరిచయాలతో క్యారమిల్, స్పిరిట్ ఇతర ముడి పదార్థాలు పంపగా 2023 నుండి ఇబ్రహీంపట్నం ఒబెఖీ బార్ లో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. 2023 ఏప్రిల్ నుండి కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించాడు జనార్ధన్ రావు. నకిలీ లేబుల్స్ కేసులో ౦4గా ఉన్న రవి హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు. బాటిల్స్ మూతలు హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు దారబోయిన ప్రసాద్.బెంగుళూరు, ముంబై, ఢిల్లీ నుండి ఏపీకి జనార్ధన్ కు ఐరిష్ వ్యాన్ లో సరఫరా చేశాడు బాలాజీ. ఒబెఖీ బార్ లో ఒకరోజు ఉండి కల్తీ మద్యం కోసం మిశ్రమం తయారు చేశాడు బాలాజీ. తర్వాత మిశ్రమం సాయంతో జనార్ధన్ రావు సోదరుడు జగన్ మోహన్ మంజీర విస్కీ, కేరళ మార్ట్ విస్కీ, ఓల్డ్ అడ్మినరల్, క్లాసిక్ బ్లూ వంటి కల్తీ మద్యం తయారు చేశాడు.మొదట కల్తీ మద్యం బాటిల్స్ ఒబెఖీ బార్ లో నే విక్రయించారు.

ఒక్కో క్వార్టర్ బాటిల్ పై 40 రూపాయలు లాభం గడించాన జనార్ధన్ రావు. 2024 ఎన్నికల సమయంలో నిఘా పెరగడంతో బాలాజీ స్పిరిట్ సరఫరా చేయలేదు. కొత్తగా ప్రైవేట్ మద్యం దుకాణాలు తెరవడంతో కల్తీ మద్యం కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేశాడు జనార్ధన్ రావు. తంబళపల్లి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్రారెడ్డికి జనార్ధన్ రావు స్నేహితుడు. టీడీపీ నేత జయచంద్రారెడ్డి అనుచరుడు సురేంద్ర నాయుడు, జయచంద్రారెడ్డి పీఏ రాజేశ్ వైన్ షాపులు కొనుగోలు చేశారు. ములకలచెరువుకు చెందిన బాలగిరి సిద్దా ద్వారా రాజేష్, సురేంద్రతో స్నేహం చేశాడు జనార్ధన్ రావు. వారికి మద్యం వ్యాపారంలో అనుభవం లేకపోవడంతో వ్యాపారంలో నష్టం చవిచూశారు. దాంతో షాపులు జనార్ధనరావు పర్యవేక్షణ చేయమన్నారు. 2025 మే, జూన్ లో ములకలచెరువులో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. అదే సమయంలో ఇబ్రహీంపట్నంలో కూడా కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించి విక్రయాలు జరిపాడు. జయచంద్రారెడ్డి ఆఫ్రికాలో ఉన్నాడని తెలిసి అక్కడికి గత నెల 25న వెళ్ళాడు జనార్ధన్ రావు. ఆఫ్రికాలోని రువాండలో జనార్ధన్ ఉన్న సమయంలో ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం తయారీపై దాడులు నిర్వహించారు. అది తెలుసుకుని జనార్ధన్ ఇండియాకు వచ్చాడు" అని రిపోర్టులో పొందుపరిచారు.

# వైసీపీ నేతల్లో అసంతృప్తులు

విజయవాడ,అక్టోబరు 12 ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పరిస్థితులు క్షణం క్షణం మారిపోతున్నాయి. ఏపీలో ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడంతో ఆ పార్టీలో కీలకంగా పనిచేసిన పలువురు నేతలు అధికార కూటమి వైపు మొగ్గు చూపారు. ఆ సమయంలో ఆ పార్టీ భవిష్యత్తు లేదని భావించిన నేతలు, వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ స్థిరత్వం కోసం టిడిపి జనసేన పార్టీలలో చేరారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారినట్లు తెలుస్తోంది. తాజాగా ఆ నేతల్లో కొందరు మళ్లీ వైసీపీ వైపు మొగ్గుచూపుతున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.జిల్లాల వారీగా చూస్తే, వైసీపీని విడిచి వెళ్లిన వారిలో చాలా మంది కొత్త పార్టీల్లో సరైన గుర్తింపు పొందలేదనే భావన కలిగింది. ముఖ్యంగా మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి , ఆళ్ల నాని, మోపిదేవి వెంకటరమణ వంటి నేతలకు కూటమి ప్రభుత్వంలో పెద్దగా ప్రాధాన్యం దక్కలేదని అంటున్నారు. ఒకప్పుడు జిల్లాల్లో ప్రభావవంతమైన నేతలుగా ఉన్న వీరు ఇప్పుడు కొత్త పార్టీల్లో రెండో శ్రేణి నేతలుగా మారిపోయిన పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.మరోవైపు మాజీ ఎమ్మెల్యేలు ఉదయభాను, కిలారు రోశయ్య , పెండెం దొరబాబు వంటి వారు తమ స్థాయిని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నా, పార్టీ అంచనాలకు తగ్గ గుర్తింపు అందలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉదయభాను ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడిగా పని చేస్తున్నప్పటికీ, పెద్దగా రాజకీయ ప్రభావం చూపలేకపోయారు. ఇదే సమయంలో దొరబాబు పిఠాపురం ప్రాంతంలో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ, ఆయనకూ పెద్దగా అవకాశాలు రాలేదు.వైసీపీకి చాలా కాలం సన్నిహితుడిగా ఉన్న మాజీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి అయితే రాజకీయ సన్యాసం ప్రకటించి పూర్తిగా పార్టీకి దూరమయ్యారు. కానీ పార్టీని విడిచి వెళ్లిన ఇతర నేతలు మాత్రం ఇప్పుడు మళ్లీ పాత గూటికి చేరాలా అనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. వీరిలో కొందరు ఇప్పటికే వైసీపీ నాయకులతో అనధికారికంగా సంప్రదింపులు ప్రారంభించినట్టు చెబుతున్నారు.

మరికొందరు మాత్రం జగన్ మోహన్ రెడ్డి నుంచి ఆహ్వానం వస్తే తిరిగి చేరతామని భావిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ నేతల పరిస్థితి "ముందుకెళ్తే నుయ్యి, వెనక్కి వస్తే గొయ్యి" అన్నట్లు మారింది. కొత్త పార్టీల విధానం, పనితీరు తమ రాజకీయ ధోరణికి సరిపోకపోవడం వల్ల వారు అసహనంతో ఉన్నారని చెబుతున్నారు. తమ గత రాజకీయ జీవితం వైసీపీ, అంతకు ముందు కాంగ్రెస్ వాతావరణంలో సాగిందని, ఇప్పుడు కూటమి పార్టీల ధోరణి పూర్తిగా భిన్నంగా ఉందని కొందరు సన్నిహితుల వద్ద వాపోతున్నారని సమాచారం.ఇలా, ఈ రాజకీయ వలసదారుల భవిష్యత్తు ఏ దిశలో సాగుతుందో, నిజంగా ఎవరైనా మళ్లీ వైసీపీలో చేరుతారా లేదా అన్నది చూడాల్సిందే. కానీ ఈ ప్రచారం మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు తావిస్తోంది.

# పత్తి పొలాల్లో దొంగలు పడ్డారు

కర్నూలు ,అక్టోబరు 13 పంట పొలాలు బాగా పూసి, పత్తి కాయలు తెల్లగా మారుతుంటే? కొందరికి ఆ పంటను చూసి అసూయ పుడుతుంది. అందుకే చాలా మంది రైతులు దిష్టిబొమ్మలు పెట్టి పంటను కాపాడుకుంటారు.కానీ కర్నూల్ జిల్లాలోని కోసగి ఊరికి చెందిన రైతు కోసిగయ్యకు ఆ అవకాశం కూడా లేకపోయింది. ఎకరం 50 సెంట్ల భూమిలో పత్తి వేసి, దానికి పెట్టుబడి కింద లక్షా యాభై వేలు ఖర్చు చేశాడు. మంచి పంట వచ్చింది. అప్పులు తీరిపోతాయని, కొంత ఊపిరి పీల్చుకుంటానని అనుకున్నాడు. ముందు రోజు వెళ్లి పండిన పంట చూసుకుని.. ఇక కోయిద్దాం అని కూలోళ్లను కూడా మాట్లాడుకున్నాయి. తెల్లారి వెళ్లి చూస్తే చేనులో పత్తి అంతా మాయమైంది మొత్తం పత్తిని ఎవరో రాత్రికి రాత్రే దోచుకుపోయారు.ఇంట్లో అందరం కష్టపడి పంట వేసాం. వానలతో కొంత నష్టం వచ్చినా, చివరికి బాగానే పండింది. కానీ రాత్రికి రాత్రే 15 క్వింటాళ్ల పత్తి దోచుకుపోయారు. ఇప్పుడు ఏం చేయాలో అర్థం కావట్లేదు" అంటూ బాధపడుతున్నాడు కోసిగయ్య.ఇలా దొంగతనాలు పెరగడంతో, రైతులు ఇప్పుడు పంటకావలికి కూడా సీసీ కెమెరాలు పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాపాడుకోవడమే కాదు.. ఇప్పుడు పంటను కూడా కాపాడుకోవడం రైతులకు కొత్త సవాలుగా మారింది.ఇంత పెద్ద ఎత్తున పత్తి బస్తాలు దొంగతనం అవుతుంటే, తప్పక సీసీ కెమెరాలు ఏదో చోట పడతాయి. ఆ దొంగలను పట్టుకుని పంట రైతుకి తిరిగి ఇచ్చినా కోసిగయ్యకు కొంత ఊరట దొరుకుతుంది.

# 15 నెలల్లో ఏడు ప్లాంట్లు..

## కంపెనీలను ఆకర్షిస్తున్న జిల్లా..

కర్నూలు ,అక్టోబరు 13 ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలోనే గత 15 నెలల కాలంలో ఏపీలో 12 వేలకోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థ ముందుకు వచ్చాయి. తాజాగా కర్నూలు జిల్లాలో రిలయన్స్ సంస్థ రూ.1700 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేసే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

కర్నూలు జిల్లాలోనే ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు కానుండటం విశేషం.ఏపీలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న పారిశ్రామిక విధానాల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి.

ఈ క్రమంలోనే ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగం గత 15 నెలల కాలంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించింది. ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి రూ.12 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చినట్లు లెక్కలు చెప్తున్నాయి. ఏపీలో 12 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థలు ముందుకు వచ్చాయి. ఇందులో ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ కర్నూలు జిల్లాలో రూ.1700 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయనుంది.మరోవైపు ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కర్నూలు జిల్లాలో ఎక్కువగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటవుతున్నాయి. ఈ 15 నెలల కాలంలో ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు కర్నూలులోనే ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభం కావటం విశేషం.

ఇటు హైదరాబాద్, అటు బెంగళూరుకు సమాన దూరంలో ఉండటం కర్నూలు జిల్లాకు కలిసి వస్తోంది. కర్నూలు నుంచి హైదరాబాద్ రోడ్డు మార్గంలో రావాలంటే మూడు గంటలు సమయం పడుతుంది. అలాగే కర్నూలు నుంచి బెంగళూరుకు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే ఐదు గంటలు పడుతుంది. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లావైపు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. రోడ్డు మార్గం ద్వారా ఉత్పత్తుల రవాణా సులభంగా, వేగంగా జరపవచ్చనే ఆలోచనతో కర్నూలు వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది.కర్నూలు జిల్లాలోని ఓర్వకల్‌లో సాఫ్ట్ డ్రింక్స్, పండ్ల రసాల ప్లాంట్ ఏర్పాటు చేయాలనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతిపాదనను ఏపీ కేబినెట్ ఇటీవల ఆమోదించింది. ఈ ప్లాంట్‌ను దాదాపు రూ.1,700 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా దాదాపు 1,200 మందికి ఉపాధి దొరుకుతుందని అంచనా. పశువుల దాణా, గోతాముల తయారీలో ప్రముఖ సంస్థ ఒకటి గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 11 యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ కంపెనీ దాదాపు రూ. 450 కోట్లతో ఈ ప్లాంట్లు ఏర్పాటు చేయనుంది.కుప్పం నియోజకవర్గంలో రూ.250 కోట్లతో మహిళా స్వయం సహాయక బృందం పాడి, పశువుల దాణా ప్లాంటును ఏర్పాటు చేస్తోంది. అలాగే కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురంలో రూ.430 కోట్లతో మదర్ డెయిరీ పండ్ల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే ఏస్ ఇంటర్నేషనల్ రూ.750 కోట్లతో కుప్పం నియోజకవర్గంలో భారీ డెయిరీని ఏర్పాటు చేస్తోంది.మరోవైపు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఏపీ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వెల్లడించారు.

పామాయిల్ తయారీలో ప్రముఖ సంస్థ ఒకటి రూ.250 కోట్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిఫైనరీ ఏర్పాటు చేయనుందని వెల్లడించారు. ఏబీఎస్ ప్రోటీన్స్ అనే సంస్థ రూ.400 కోట్లతో ఏపీలో చికెన్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసిందని వెల్లడించారు. ఎంఎస్ఎంఈ యూనిట్ల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్‌లోక వేయి కోట్లు పెట్టుబడులు రాబట్టినట్లు మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వివరించారు.

# పాలిటిక్స్ కి రాయపాటి ఫ్యామిలీ దూరం

గుంటూరు,అక్టోబరు 12 రాజకీయంగా ఒక వెలుగు వెలిగిన చాలా కుటుంబాలు తర్వాత కనుమరుగయ్యాయి. అటువంటి జాబితాలో చాలా కుటుంబాలు ఉన్నాయి. అయితే గుంటూరు జిల్లాలో తనకంటూ రాజకీయం చేసిన రాయపాటి కుటుంబం ఇప్పుడు.. స్వచ్ఛంద విరమణ చేయాల్సి వచ్చింది. ఆ పరిస్థితులు దాపురించాయి. చిన్న వయసులోనే కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజ్యసభలో అడుగుపెట్టారు రాయపాటి సాంబశివరావు. తెలుగుదేశం ప్రభంజనంలో సైతం ఆయన గెలిచిన సందర్భాలు ఉన్నాయి. అయితే రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితుల్లోకి వెళ్ళింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో టిడిపిలోకి వచ్చారు రాయపాటి. ఒకసారి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. రెండోసారి పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఎన్నికల్లో ఆయనకు కానీ.. కుటుంబానికి కానీ ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదు చంద్రబాబు. దీంతో ఎన్నికలకు ముందు రాయపాటి కుమారుడు టిడిపి నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అందుకే టిడిపి అధికారంలోకి వచ్చినా ఆ కుటుంబానికి ఎటువంటి ప్రాధాన్యం లేకుండా పోయింది. అందుకే ఆ కుటుంబం పూర్తిగా రాజకీయాలనుంచి వైదొలగాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.1982లో తెలుగుదేశం పార్టీ ( ఆవిర్భవించింది. ఆ సమయంలో యువజన కాంగ్రెస్ లో ఉన్నారు రాయపాటి సాంబశివరావు. కమ్మ సామాజిక వర్గం నేత కావడంతో ఆయనను గుర్తించింది కాంగ్రెస్ పార్టీ. తొలిసారిగా రాజ్యసభకు నామినేట్ చేసింది. అప్పుడు ఆయన వయసు కేవలం 39 సంవత్సరాలు మాత్రమే. అటు తరువాత కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నేతగా ఎదిగారు రాయపాటి. 1996, 1998, 2004, 2009లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా గెలిచారు. 2014లో టిడిపి తరఫున పోటీ చేసి మరోసారి పార్లమెంట్ సభ్యులు అయ్యారు. 2019లో టిడిపి తరఫున పోటీ చేసి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో తనతో పాటు తన కుమారులను పోటీ చేయించాలని చూశారు. కానీ మారిన సమీకరణ నేపథ్యంలో చంద్రబాబు చాన్స్ ఇవ్వలేదు. 2024 ఎన్నికల్లో రాయపాటి సాంబశివరావు నరసారావు పేట పార్లమెంట్ సీటును ఆశించారు. గుంటూరు నుంచి కూడా అవకాశం కోరారు. కుమారుడు రంగారావుకు సత్తెనపల్లి టికెట్ అడిగారు. కానీ సత్తెనపల్లి నుంచి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ కు ఛాన్స్ దక్కింది. గుంటూరు నుంచి పారిశ్రామికవేత్త పెమ్మసాని చంద్రశేఖర్ కు అవకాశం ఇచ్చారు. నరసరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి లావు శ్రీకృష్ణదేవరాయలకు అవకాశం ఇచ్చారు. దీంతో రాయపాటి కుమారుడు రంగారావు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు. అయితే ఇప్పుడు టిడిపి అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటుతోంది. కానీ ఇంతవరకు రాయపాటి సాంబశివరావుకు ఎటువంటి పిలుపు లేదు. దీంతో రాజకీయాలనుంచి నిష్క్రమించడమే మేలని ఆ కుటుంబం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. చూడాలి వారి నిర్ణయం ఎలా ఉంటుందో?

# గొట్టిపాటికి కలిసి రాని కాలం

విజయవాడ,అక్టోబరు 12 కొందరు మంత్రుల తీరుతో సీఎం చంద్రబాబు అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో సీఎం ఫైర్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా విద్యుత్ శాఖపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల చార్జీలు తగ్గించిన సంగతి తెలిసిందే. ట్రూ డౌన్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం చార్జీలను తగ్గించింది. చార్జీలు తగ్గించడం ఉమ్మడి ఏపీలో ఇదే తొలిసారి. కానీ దీనిపై విద్యుత్ శాఖ ప్రజల్లోకి బలంగా వెళ్లకపోవడంపై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున చార్జీలు తగ్గిస్తే ప్రచారం చేసుకోకపోతే ఎలా అంటూ క్యాబినెట్ సమావేశంలో చంద్రబాబు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుంటే ఏం చేస్తున్నారు అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను చంద్రబాబు మందలించినట్లు తెలుస్తోంది.వాస్తవానికి క్యాబినెట్ సమావేశం జరిగిన ప్రతిసారి మంత్రుల వ్యవహార శైలి చర్చకు వస్తోంది. కొంతమంది మంత్రులకు ఉద్వాసన తప్పదని ప్రచారం జరుగుతోంది. కానీ కూటమి అధికారంలోకి వచ్చి 16 నెలలు మాత్రమే అవుతోంది. సాధారణంగా మంత్రివర్గ విస్తరణ అనేది రెండేళ్లకు ఒకసారి జరుపుతారు. గత వైసిపి ప్రభుత్వం అయితే అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తరువాత విస్తరణ చేపట్టింది. కానీ చంద్రబాబు సర్కార్లో అధికారంలోకి వచ్చిన మూడు నెలల తరువాత నుంచి వింత ప్రచారం జరిగింది. మంత్రుల మార్పు ఉంటుందన్నది దాని సారాంశం. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది.అయితే తాజాగా విద్యుత్ చార్జీలకు సంబంధించి ప్రజలకు చెప్పుకోవడంలో విఫలమయ్యా మన అసంతృప్తి చంద్రబాబులో కనిపిస్తోంది. దీనిపై సంబంధిత మంత్రి గొట్టిపాటి రవికుమార్ పై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే క్యాబినెట్ సమావేశం జరిగిన ప్రతిసారి ఇటువంటి ప్రచారం జరగడం సర్వసాధారణంగా మారింది. ఇందులో ఎంత మాత్రం నిజం లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వాస్తవానికి ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి, కోస్తా, రాయలసీమ జిల్లాల నుంచి నలుగురు మంత్రులపై వేటు అని ఎప్పటినుంచో ప్రచారం సాగిస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం అటువంటి చర్యలకు దిగలేదు. ఇప్పుడు మంత్రి గొట్టిపాటి రవికుమార్ పై వేటు అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే రాజకీయంగా ఆయన బలమైన నేత. ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకునే అవకాశమే లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# చాపరాయి వాగులో ఇద్దరు గల్లంతు

## ఆచూకీ కోసం పోలీసులు గాలింపు

రంపచోడవరం : పర్యాటక ప్రాంతాల్లో ఒకరోజు సరదాగా గడుపుదామని వచ్చిన పర్యాటకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రంపచోడవరం మండలం రంప సమీపంలోని కొత్త పాకల వద్ద చాపరాయి వాగులో ఇద్దరు ఆదివారం సాయంత్రం గల్లంతైనట్లు సమాచారం అందింది. కాకినాడ నుండి ఆరుగురు పర్యాటక ప్రాంతాలు తిలకించేందుకు వచ్చి ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. వచ్చిన ఆరుగురు వ్యక్తుల్లో ఇరువురు చాపరాయి వాగులో దిగి ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. ఈ విషయాన్ని రంపచోడవరం పోలీసులు ధ్రువీకరించారు. గల్లంతైన వ్యక్తులు ఆచూకీ కోసం గాలిస్తున్నామని, చీకటి పడటం వల్ల సోమవారం ఉదయం తిరిగి గాలింపు చర్యలు చేపడతామని పోలీసులు పేర్కొన్నారు. పూర్తి వివరాలు అందాల్సి ఉంది

# వేదిక్ యూనివర్సిటీ లో చిరుత సంచారంస

తిరుపతి ఆదివారం రాత్రి వేదిక్ యూనివర్సిటీ హాస్టల్ వద్ద చిరుత సంచరించింది. హాస్టల్లోని విద్యార్థులు చిరుతను చూసి భయాందోళనకు గురయ్యారు. మూడు రోజులుగా ఎస్ వి యూనివర్సిటీ వేదిక్ యూనివర్సిటీ ప్రాంతాలలోనే చిరుత సంచరిస్తోంది. అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సిబ్బందికి ఫారెస్ట్ అధికారులు సూచనలు చేసారు.

# 15 నెలల్లో ఏడు ప్లాంట్లు..

# కంపెనీలను ఆకర్షిస్తున్న జిల్లా..

కర్నూలు ,అక్టోబరు 13 ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి.

ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలోనే గత 15 నెలల కాలంలో ఏపీలో 12 వేలకోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థ ముందుకు వచ్చాయి. తాజాగా కర్నూలు జిల్లాలో రిలయన్స్ సంస్థ రూ.1700 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేసే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లాలోనే ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు కానుండటం విశేషం.ఏపీలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది.

ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న పారిశ్రామిక విధానాల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగం గత 15 నెలల కాలంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించింది. ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి రూ.12 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చినట్లు లెక్కలు చెప్తున్నాయి. ఏపీలో 12 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థలు ముందుకు వచ్చాయి. ఇందులో ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ కర్నూలు జిల్లాలో రూ.1700 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయనుంది.మరోవైపు ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కర్నూలు జిల్లాలో ఎక్కువగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటవుతున్నాయి. ఈ 15 నెలల కాలంలో ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు కర్నూలులోనే ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభం కావటం విశేషం. ఇటు హైదరాబాద్, అటు బెంగళూరుకు సమాన దూరంలో ఉండటం కర్నూలు జిల్లాకు కలిసి వస్తోంది. కర్నూలు నుంచి హైదరాబాద్ రోడ్డు మార్గంలో రావాలంటే మూడు గంటలు సమయం పడుతుంది. అలాగే కర్నూలు నుంచి బెంగళూరుకు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే ఐదు గంటలు పడుతుంది. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లావైపు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. రోడ్డు మార్గం ద్వారా ఉత్పత్తుల రవాణా సులభంగా, వేగంగా జరపవచ్చనే ఆలోచనతో కర్నూలు వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది.కర్నూలు జిల్లాలోని ఓర్వకల్‌లో సాఫ్ట్ డ్రింక్స్, పండ్ల రసాల ప్లాంట్ ఏర్పాటు చేయాలనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతిపాదనను ఏపీ కేబినెట్ ఇటీవల ఆమోదించింది. ఈ ప్లాంట్‌ను దాదాపు రూ.1,700 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా దాదాపు 1,200 మందికి ఉపాధి దొరుకుతుందని అంచనా. పశువుల దాణా, గోతాముల తయారీలో ప్రముఖ సంస్థ ఒకటి గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 11 యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ కంపెనీ దాదాపు రూ. 450 కోట్లతో ఈ ప్లాంట్లు ఏర్పాటు చేయనుంది.కుప్పం నియోజకవర్గంలో రూ.250 కోట్లతో మహిళా స్వయం సహాయక బృందం పాడి, పశువుల దాణా ప్లాంటును ఏర్పాటు చేస్తోంది. అలాగే కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురంలో రూ.430 కోట్లతో మదర్ డెయిరీ పండ్ల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే ఏస్ ఇంటర్నేషనల్ రూ.750 కోట్లతో కుప్పం నియోజకవర్గంలో భారీ డెయిరీని ఏర్పాటు చేస్తోంది.

మరోవైపు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఏపీ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వెల్లడించారు. పామాయిల్ తయారీలో ప్రముఖ సంస్థ ఒకటి రూ.250 కోట్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిఫైనరీ ఏర్పాటు చేయనుందని వెల్లడించారు. ఏబీఎస్ ప్రోటీన్స్ అనే సంస్థ రూ.400 కోట్లతో ఏపీలో చికెన్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసిందని వెల్లడించారు. ఎంఎస్ఎంఈ యూనిట్ల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్‌లోక వేయి కోట్లు పెట్టుబడులు రాబట్టినట్లు మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వివరించారు.

# 40 ఏళ్లుగా రిపేర్ లేని రోడ్డు

పూణె, అక్టోబరు 13, (న్యూస్ పల్స్) మన భారతదేశంలో కొన్ని ప్రయాణాలు చేసేటప్పుడు గతుకుల రోడ్లు.. డ్యామేజ్ అయినా రహదారులు కనిపిస్తూ ఉంటాయి. అయితే కొత్తగా వేసిన రోడ్డు సైతం కొన్ని రోజుల తర్వాత వెంటనే గుంతలు పడడం లేదా డ్యామేజ్ అవ్వడం జరుగుతుంది. కానీ పూణేలోని ఓ రోడ్డు 48 సంవత్సరాల కిందట వేయగా.. ఇప్పటివరకు ఆ రోడ్డు చెక్కుచెదరకుండా ఉంది. అంతేకాకుండా 2.5 కిలోమీటర్ల వరకు ఒక్క గుంత కూడా కనిపించదు. అసలు విషయం ఏంటంటే ఈ రోడ్డు నిర్మించే ముందే కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి ఒక సవాలు విసిరారు. 10 సంవత్సరాల వరకు ఈ రోడ్డుపై ఒక్క గుంత ఉన్న కూడా తిరిగి రోడ్డు మొత్తం వేస్తామని అన్నారు.. కానీ 48 సంవత్సరాల వరకు ఆ రోడ్డు నాణ్యతతో ఉంది. ఇంతకీ ఆ రోడ్డు పూణేలో ఎక్కడ ఉంది? దీనిని నిర్మించింది ఎవరు? ఆ తర్వాత వీరికి జరిగిన నష్టం ఏంటిపూణే లోని జంగ్లీ మహారాజ్ రోడ్.. దీనినే ప్రస్తుతం ఏఓ రోడ్డు అని పిలుస్తున్నారు. శివాజీ నగర్ నుంచి దక్కన్ జింఖానా వరకు 2.5 కిలోమీటర్ల వరకు 6 రోడ్డు కనిపిస్తుంది. దీనిని 1976 జనవరిలో ప్రారంభించారు. 1972లో మహారాష్ట్రలో కరువు, మరదల కారణంగా పూణేలోని చాలా ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసం అయ్యాయి. ఆ సమయంలో కొందరు రాజకీయ నాయకులు మాట్లాడుతూ ముంబైలోని రోడ్లు ఎన్నో వరదలు వచ్చినా కూడా తట్టుకొని ఎందుకు ఉంటున్నాయి? అన్న ప్రశ్నలు లేవనెత్తారు. దీంతో ముంబైకి చెందిన రెకాండో అనే సంస్థ హాట్ మిక్స్ హాట్ ఎతిలీ అనే టెక్నాలజీతో రోడ్లను నిర్మిస్తుందని కొందరు చెప్పారు. ఈ రికనీడో సంస్థను పార్శి సోదరులు నడిపేవారు. ఈ విషయం తెలుసుకున్న పూణేలోని కార్పొరేటర్ శ్రీకాంత్ శిలోరే పట్టుదలతో పార్శ బ్రదర్స్ కు శివాజీ నగర్ రోడ్డు కాంటాక్ట్ గా అప్పగించారు.అయితే వారు కాంటాక్ట్ లో పేర్కొన్న ప్రకారం.. 10 సంవత్సరాల వరకు రోడ్డు నాణ్యత దెబ్బతింటే తిరిగి పూర్తిగా నిర్మిస్తామని సవాల్ విసిరారు. వీరు ఈ రోడ్డు నిర్మించే సమయంలో నాణ్యతను ఉపయోగించి హాట్ ఎతిలీ టెక్నాలజీని ఉపయోగించారు. భవిష్యత్తులో కేబుల్స్, తుఫాను వంటి నీటి కాలువల కోసం రోడ్డు అంచున ప్రత్యేకంగా డక్టులను ఏర్పాటు చేశారు.ఈ విధంగా వారు వేసిన రోడ్డు 48 సంవత్సరాల వరకు నాణ్యతతో కూడుకొని ఉంది. ఇప్పటివరకు ఈ రోడ్డుపై ఎక్కడ గుంత ఏర్పడలేదు. 2010లో స్వల్ప మరమ్మతులు మినహా రోడ్డుకు నిర్వహణ ఖర్చులు ఎక్కడ అవసరం పడలేదు. అయితే దురదృష్టం ఏంటంటే ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత రికండో కంపెనీకి మళ్లీ కొత్త ప్రాజెక్టు రాలేదు. పార్శ బ్రదర్స్ వయసు ఎక్కువగా కారణంగా వారు మరో ప్రాజెక్టు చేపట్టలేదు అన్న ప్రచారం ఉంది. ఇటీవల వేసిన చాలా రోడ్లు, బ్రిడ్జిలు ఏడాది తిరగకముందే నాణ్యతను దెబ్బతింటున్నాయి. అలాంటి వారికి ఈ ఏఓ రోడ్డు స్ఫూర్తిదాయకమని చెప్పవచ్చు.

# మార్పులతో బీహార్ ఎలక్షన్స్

పాట్నా, అక్టోబరు 13, (న్యూస్ పల్స్) బీహార్ అసెంబ్లీకి నవంబర్‌లో ఎన్నికల జరుగనున్నాయి. రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఈ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ అమలు చేయని మూడు కీలక చర్యలను ఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. అధికార, విపక్ష పార్టీలకు అభ్యంతరం చెప్పే వీలు లేకుండా, ఈ మార్పులు ఓట్ల క్రమబద్ధమైన లెక్కింపు, ఫేక్ ఓటింగ్ నిరోధానికి దోహదం చేయనున్నాయి.ఈసీ చేపట్టిన మూడు మూడు మార్పుల్లో మొదటిది ఇది. ప్రతీ పోలింగ్ బూత్‌లో ఓటింగ్ ప్రారంభం నుంచి అంటే ఈవీఎంల స్టిక్కర్లు తొలగించి పోలింగ్ తర్వాత మళ్లీ ఈవీఎంలకు సీల్ వేసే వరకూ వెబ్‌కాస్టింగ్ జరుగుతుంది. నేరుగా ఈ ప్రసారం మానిటరింగ్ బృందాలకు చేరుతుంది. పోలింగ్ అనంతరం కూడా మానిటరింగ్‌పై సమగ్రంగా సంతకాలతో ధృవీకరణ ఉంటుంది. దీంతో రిగ్గింగ్, ఓట్ల దొంగతనం వంటి తప్పిదాలు తక్షణమే గుర్తించడం, నిరోధించడం సాధ్యం.ఇక రెండో కీలక మార్పు ఇదీ.. ఇప్పటి వరకు ఈవీఎం ఓట్లు సరిచూసిన తర్వాత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరిగేది. ఇకపై ముందుగా పోస్టల్ ఓట్ల లెక్కింపు పూర్తయి చివర్లో ఈవీఎం ఓట్ల చివరి రౌండ్ కౌంటింగ్ జరుగుతుంది. పోస్టల్ ఓట్లలో అవకతవకలకు అవకాశమే లేకుండా, ఫలితాలపై ప్రభావం జరగకుండా ఉంటుంది.మూడోది అత్యంత కీలకమైనది ఇది. బుర్కా ధరించి వచ్చే మహిళా ఓటర్ల గుర్తింపుపై ప్రతిసారి వివాదం జరుగుతోంది. మిగతా సందర్భాల్లో బుర్కా తొలగించేందుకు అభ్యంతరం చెప్పని ముస్లిం మహిళలు.. పోలింగ్ కేంద్రాల్లో మాత్రం అభ్యంతరం చెబుతున్నారు. దీంతో ఈసారి అలాంట సమస్య ఉండకుండా ముస్లిం మహిళా ఓటర్ల బుర్కా తొలగించి ఓటర్ ఐడీ లేదా ఇతర గుర్తింపు కార్డుతో ముఖాన్ని పోల్చేందుకు అంగన్‌వాడీ మహిళలను నియమించారు. గుర్తింపు కార్డుతో ప్రత్యక్ష ముఖచిత్రం సరిపోలిన తర్వాతే ఓటు వేయాలని కొత్త విధానం. దీంతో ఫేక్ ఓటింగ్, ఐడెంటిటీ మోసాలను అరికట్టే అవకాశం ఉంది. ఇది బిహార్‌లో విజయవంతమైతే దేశవ్యాప్తంగా అమలు చేయవచ్చు.ఓటరు గుర్తింపు జాబితాలో అభ్యర్థుల ఫొటోలు బ్లాక్?అండ్?వైట్ స్థానంలో కలర్ రూపంలో ఉండనున్నాయి.దీనివల్ల గుర్తుపట్టడం సులభం.ఈ విధానాలు విజయవంతమైతే, బీహార్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా ఓటర్ల నిజమైన హక్కులను రక్షించే కొత్త ఎన్నికల ప్రమాణంగా నిలుస్తాయి. ముఖ్యంగా నిరంతర వెబ్‌కాస్టింగ్, పోస్టల్ ఓట్ల క్రమబద్ధత, బుర్కా ధ్రువీకరణ ఇవి ఓటు ప్రక్రియలో పరివర్తనాత్మక మార్పులు.

# జాతీయ రహదారిపై వ్యతిరేకలో దిశలో ప్రయాణం అత్యంత ప్రమాదకరం.



ఆలమూరు. (కొత్తపేట) జాతీయ రహదారిపై వ్యతిరేక దిశలో ప్రయాణం అత్యంత ప్రమాదకరమైందని, జాతీయ రహదారుల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆలమూరు ఎస్సై జి నరేష్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో అధికంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల ప్రాంతాలను (బ్లాక్ స్పాట్) గుర్తించి ఆ ప్రాంతాల్లో ఆదివారం రాత్రి వాహన తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా మూలస్థాన అగ్రహారం, చొప్పెల్ల, చెముడులంక, మడికి సెంటర్ వద్ద జాతీయ రహదారిపై ముమ్మర తనిఖీలు నిర్వహించి ఇటువంటి ప్రయాణ వలన జరిగే ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకుండా, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన జరిగే దుష్ఫలితాలు పై వాహనదారులు వివరించారు. అనంతరం మద్యం సేవించి (డ్రంక్ అండ్ డ్రైవ్), వ్యతిరేక దిశలో వస్తున్న పలువురు వాహనదారులపై కేసులను నమోదు చేసి అపరాధ రుసుం విధించారు. ఈ దాడుల్లో ఆలమూరు పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు హైవే పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బనకచర్ల డీపీఆర్ కోసం టెండర్లు

మహబూబ్ నగర ,అక్టోబరు 12 పోలవరం?బనకచర్ల లింక్ ?ప్రాజెక్టు విషయంలో ఏపీ, కేంద్రం ఒక్కటయ్యాయి. ప్రాజెక్టుపై తెలంగాణతో పాటు కర్నాటక, తాజాగా మహారాష్ట్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోని ఏపీ సీఎం చంద్రబాబు.. తన మిత్ర పక్షమైన బీజేపీ అండతో బనకచర్లపై వేగం పెంచారు. ఈ క్రమంలో డిటెయిల్డ్? ప్రాజెక్ట్? రిపోర్టు (డీపీఆర్) తయారీ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్లను పిలిచింది. అదే రోజు నుంచి సంస్థలకు టెండర్? డాక్యుమెంట్ అందుబాటులో ఉంచింది. ఈ నెల 22న ఉదయం 11 గంటల వరకు టెండర్?డాక్యుమెంట్లను సమర్పించేలా గడువు విధించింది. టెండర్?డిపాజిట్?రూ.7.75 లక్షలుగా పేర్కొన్న ఏపీ.. పని విలువను రూ.9.2 కోట్లుగా వెల్లడించింది. ఈ విషయమై 20 రోజుల క్రితమే తెలంగాణ సర్కార్‌కు కేంద్ర జలశక్తి శాఖ లేఖ రాసినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రాజెక్టుకు టెక్నో ఎకనామికల్?అప్రైజల్స్?ఇవ్వబోతున్నామని ఆ లేఖలో పేర్కొన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రాజెక్టుకు సంబంధించి ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు (పీఎఫ్ఆర్)ను కొద్ది నెలల క్రితం కేంద్రానికి ఏపీ సమర్పించింది. దీంతో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దంటూ కేంద్ర మంత్రికి సీఎం రేవంత్? రెడ్డి లేఖ రాయగా, ఈ మేరకు కేంద్రం రిప్లై ఇచ్చినట్టు తెలిసింది. ఏపీ చేపట్టిన పోలవరం బనకచర్ల ప్రాజెక్టుపై మహారాష్ట్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రాజెక్టును వరద జలాల ఆధారంగా కడుతున్నట్టు ఏపీ చెబుతున్నదని.. అయితే, ఆ వరద జలాలు ఎగువ రాష్ట్రాలు వాడుకోగా మిగిలిన జలాలనే మళ్లిస్తారా లేదా అన్నది క్లారిటీ లేదని పేర్కొంది. ఎగువ రాష్ట్రాలు ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టులకు దీని వల్ల నష్టం జరిగే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేసింది. గోదావరి జలాలను కృష్ణా బేసిన్?మీదుగా పెన్నా బేసిన్‌కు తరలిస్తున్నారు కాబట్టి.. బచావత్?ట్రిబ్యునల్?అవార్డు ప్రకారం ఆ తరలించే జలాల్లో తమకూ వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈ మేరకు పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్?పీఎఫ్ఆర్‌పై తాజాగా సెంట్రల్?వాటర్?కమిషన్?(సీడబ్ల్యూసీ)కు మహారాష్ట్ర తన అభ్యంతరాలను తెలియజేసింది. పీఎఫ్ఆర్‌లో పేర్కొన్న అంశాలపై ఎగువ రాష్ట్రాలు క్రాస్?ఎగ్జామినేషన్?చేసే అవకాశం ఇవ్వాలని కోరింది. 1978 బచావత్ ట్రిబ్యునల్ అవార్డు కూడా పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని కృష్ణా బేసిన్‌కు మళ్లిస్తున్న 80 టీఎంసీల జలాల్లో కృష్ణా బేసిన్‌లోని రాష్ట్రాలైన నాటి ఉమ్మడి ఏపీకి 45 టీఎంసీలు, కర్నాటకకు 21, మహారాష్ట్రకు 14 టీంఎంసీల చొప్పున వాటాను కేటాయించిందని గుర్తు చేసింది.ప్రస్తుతం ఏపీ పోలవరం ద్వారా ఇప్పటికే 80 టీఎంసీలను మళ్లిస్తున్నదని, పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు ద్వారా ఇప్పుడు మరో 243 టీఎంసీలను మొత్తంగా 323 టీఎంసీలను కృష్ణాకు మళ్లించనుందని పేర్కొంది. కాబట్టి బచావత్? ట్రిబ్యునల్ అవార్డు గతంలో నిర్దేశించిన నిష్పత్తి ప్రకారం ఆ మళ్లించే జలాల్లోనూ తమకు వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. కేంద్రం పీబీ లింక్ ప్రాజెక్టుకు అనుమతిస్తే అవార్డు ప్రకారం తమ వాటా వినియోగించుకుంటామని ఆ లేఖలో స్పష్టం చేసింది. ఇందులో పొరుగు రాష్ట్రాలతో సంప్రదించాల్సిన పనికూడా లేదని స్పష్టం చేసింది. వరద జలాల ఆధారంగా ప్రాజెక్టులను నిర్మించినట్టయితే.. వాటి డీపీఆర్‌ల తయారీకి మార్గదర్శకాలు ఉంటే పంపించాలని, తాము కూడా వరద ఆధారిత ప్రాజెక్టుల డీపీఆర్‌లను పంపుతామని మహారాష్ట్ర తెలిపింది. తమ రాష్ట్రంలోనూ విదర్భ తదితర కరువు పీడిత ప్రాంతాలున్నాయని ఆ లేఖలో గుర్తుచేసింది.బనకచర్ల విషయంలో ఏపీ దూకుడుపై తెలంగాణ ప్రభుత్వం మొదటి నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తున్నది. బనకచర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దని స్వయంగా సీఎం రేవంత్?రెడ్డి, ఇరిగేషన్?శాఖ మంత్రి ఉత్తమ్?కుమార్ రెడ్డి కేంద్రానికి లేఖలు రాయడంతో పాటు.. రెండు రాష్ట్రాల సీఎంలతో కేంద్రం ఏర్పాటు చేసిన మీటింగులోనూ పాల్గొన్నారు. ఆనాడు లోపల బనకచర్ల గురించి చర్చ జరగలేదని చెప్పినా.. ఏపీ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు బయట మీడియాతో బనకచర్లను కట్టితీరుతామని చెప్పారు. ఇప్పుడు ఆ వ్యవహారం డీపీఆర్?తయారీకి టెండర్ల వరకు వచ్చింది. దీంతో ఈ వ్యవహారంపై ఈఎన్సీ జనరల్?తాజాగా పోలవరం ప్రాజెక్ట్? అథారిటీ (పీపీఏ)తో పాటు సెంట్రల్?వాటర్?కమిషన్?(సీడబ్ల్యూసీ)కు ఫిర్యాదు చేశారు. టెండర్ల ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లో ఆపాలని డిమాండ్?చేశారు. ఏపీ అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రాజెక్టు చేపడ్తోందని, వరద జలాల కాన్సెప్టే లేనప్పుడు దాని ఆధారంగా ఎలా ప్రాజెక్టును చేపడతారని ప్రశ్నించారు. వెంటనే టెండర్ల ప్రక్రియను ఆపడంతో పాటు ముందుకు వెళ్లకుండా ఏపీని కట్టడి చేయాలని కోరారు.

# బీహార్ ఎన్డీయే లెక్క తేలింది

పాట్నా, అక్టోబరు 13, (న్యూస్ పల్స్) బీహార్‌లో సీట్ల పొత్తు చర్చలు కొలిక్కి వస్తున్నాయి. ఎన్డీఏ కూటమిలో సీట్ల సర్దుబాటుపై ఢిల్లీలో బీజేపీ నేతల కీలక సమావేశం జరిగింది. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో జరిగిన భేటీ అమిత్‌షాతో పాటు పలువురు కీలక నేతలు హాజరయ్యారు. అక్టోబర్ 13వ తేదీన బీజేపీ అభ్యర్థుల జాబితా విడదలయ్యే అవకాశం ఉంది. ఎల్‌జేపీ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్‌తో బీజేపీ నేతల మంతనాలు జరిపారు. సీట్ల సర్దుబాటు కొలిక్కి రావడంతో సంతోషంగా ట్వీట్ చేశారు.త్వరలో జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు, ఎన్డీఏ సభ్యులందరూ పరస్పర అంగీకారంతో సీట్ల పంపిణీని సుహృద్భావ వాతావరణంలో పూర్తి చేశారని, బీజేపీ బీహార్ ఇన్‌చార్జ్ వినోద్ తవ్డే అన్నారు. ఈ నిర్ణయాన్ని అన్ని ఎన్డీఏ పార్టీల నాయకులు, కార్యకర్తలులు ఆనందంగా స్వాగతించారని వినోద్ తవ్డే అన్నారు. బీహార్‌లో మరో ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అన్ని మిత్రదేశాలు సిద్ధంగా ఉన్నాయని, దృఢ సంకల్పంతో ఉన్నాయని ఆయన తెలిపారు. అన్ని ఎన్డీఏ పార్టీల నాయకులు, కార్యకర్తలు దీనిని ఆనందంగా స్వాగతించారని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సోషల్ మీడియా వేదికగా ప్రకటిచారు.

బీజేపీ ? 101 సీట్లు

జేడీయూ ? 101 సీట్లు

ఎల్‌జేపీ (రామ్ విలాస్) ? 29 సీట్లు

ఆర్ఎల్ఎమ్వో ? 06 సీట్లు

హామ్ ? 06 సీట్లు

ఎన్డీఏ లో సీట్ల పంపకాల ఏర్పాటు గురించి కేంద్ర మంత్రి, హామ్ వ్యవస్థాపకుడు జితన్ రామ్ మాంఝీ మాట్లాడుతూ, “ఎటువంటి ఆగ్రహం లేదా ఫిర్యాదు లేదు. మేమందరం సంతృప్తి చెందాము. మాకు ఆరు సీట్లు వచ్చాయి. కాబట్టి ఇది హైకమాండ్ నిర్ణయం. మేము దానిని అంగీకరిస్తున్నాము” అని అన్నారు.బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. మొదటి దశ పోలింగ్ నవంబర్ 6న జరుగుతుంది. 121 స్థానాలకు. రెండవ దశ పోలింగ్ నవంబర్ 11న జరుగుతుంది. 122 స్థానాలకు. ఫలితాలు నవంబర్ 14న ప్రకటిస్తారు. ఈ ఎన్నికల్లో 74.2 మిలియన్ల ఓటర్లు ఉన్నారు.

వీరిలో 39.2 మిలియన్లు పురుషులు, 34.9 మిలియన్లు మహిళలు. రెండు దశల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీఏ కూటమిలో ఐదు పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయి. బీహార్‌లో థర్డ్‌ఫ్రంట్ నుంచి మజ్లిస్ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపుతోంది. 16 జిల్లాల్లో 32 మంది అభ్యర్థుల తొలి జాబితాను మజ్లిస్ పార్టీ విడుదల చేసింది. 100 సీట్లలో పోటీ చేస్తామని ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రకటించారు.మరోవైపు అక్టోబర్ 15వ తేదీ నుంచి బీహార్ ఎన్నికల ప్రచార రంగంలోకి దిగనున్నారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ. ఈ నెల 15న బీజేపీ కార్యకర్తలతో మోదీ మాట్లాడుతారు. మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ ప్రచారంలో పాల్గొనాలని.. తమ సూచనలు నమో యాప్‌లో పంచుకోవాలని కార్యకర్తలకు సూచించారు.

కార్యకర్తల సూచనలపై ప్రధాని మోదీ సమావేశంలో చర్చిస్తారు.

## ఎక్సైజ్ ఆఫీస్ ఎదుట వైసిపి శ్రేణులు నిరసన

పిడుగురాళ్ల, వైసీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ఆదేశాలతో పిడుగురాళ్ల పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట సోమవారం వైసీపీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, నకిలీ మద్యం పై వెంటనే సీబీఐ దర్యాప్తు చేపించాలని వైసీపీ నాయకుడు డిమాండ్ చేశారు. అనంతరం ఎక్సైజ్ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మరియు మండలానికి సంబంధించిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో పలువురు సినీ ప్రముఖులు

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో నూతన వధూవరులు నార్ని నితిన్ దంపతులతో జూనియర్ ఎన్టీఆర్ సతీమణి లక్ష్మి ప్రణతి, ప్రముఖ బాలీవుడ్ సినీ నిర్మాత ఎక్తా కపూర్, సినీ కథానాయకి క్రితి శెట్టి, ప్రముఖ దర్శకుడు వెంకీ కుడుములలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయం రంగనాయకుల మండపంలో సినీ ప్రముఖులకు వేదపండితులు ఆశీర్వచనం అందించగా?ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# గేమ్ ఛేంజర్ గా విజయవాడ రహదారి

హైదరాబాద్,అక్టోబరు 12 తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య కేంద్రం విజయవాడ మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గబోతోంది. 6-7 గంటల సమయాన్ని కేవలం 2 గంటల్లోనే చేరుకునేలా ఒక బృహత్తర ప్రాజెక్టు శరవేగంగా ముందుకు కదులుతోంది. రెండు నగరాల మధ్య కొత్త 6-లేన్ల హైవే నిర్మించడం ద్వారా రెండు నగరాల మధ్య దూరం కేవలం 2 రెండు గంటలకు తగ్గుతుందని భావిస్తున్నారు. సాధారణంగా ఈ రెండు నగరాల మధ్య ప్రయాణానికి దాదాపు 5 నుండి 6 గంటల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో 235 కిలోమీటర్ల పొడవైన ఈ కొత్త మార్గం అందుబాటులోకి వస్తే, ఇది ఈ ప్రాంత కనెక్టివిటీకి ఒక గేమ్ ఛేంజర్ గా మారనుంది.ప్రస్తుతం విజయవాడ ? హైదరాబాద్ మధ్య ఔఊ 65 ఉంది. ఇది నాలుగు లేన్ల రహదారి. దీన్ని 6 లేన్లకు విస్తరించాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు దీనికి మోక్షం కలుగుతోంది. ఈ జాతీయ రహదారిని 6 లేన్లకు విస్తరించడంతో పాటు అత్యాధునిక సౌకర్యాలతో దీన్ని ప్రమాదరహితంగా తీర్చిదిద్దనున్నారు. 2 గంటల్లో ప్రయాణం సాధ్యమయ్యేలా యాక్సెస్ కంట్రోల్ ఎక్స్ ప్రెస్ హైవేని నిర్మిస్తారు. అంటే ఇరువైపులా కంచె వేసి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూస్తారు. తద్వారా గరిష్ట వేగం సాధ్యమవుతుంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ నుంచి చౌటుప్పల్, నార్కట్ పల్లి, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ, మునగాల, చిల్లకల్లు, నందిగామ, కంచికచర్ల, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, విజయవాడ వరకూ ఈ రహదారి ఉంటుంది.సాధారణంగా రోడ్డు ప్రాజెక్టుల్లో ఎదురయ్యే జాప్యాలకు భిన్నంగా, ఈ మెగా ప్రాజెక్టు పనులు శరవేగంగా కదులుతున్నాయి. ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన టెండర్లను వచ్చే ఏడాది మార్చి నాటికి ఖరారు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. పనులు వేగంగా పూర్తి చేసి, రోడ్డును త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ 6-లేన్ల హైవేను అత్యాధునిక ప్రమాణాలతో డిజైన్ చేస్తున్నారు. వాహనాలు సురక్షితంగా, సమర్థవంతంగా, గరిష్ట వేగంతో ప్రయాణించడానికి వీలుగా రోడ్డు నిర్మాణం జరగనుంది. తద్వారా వేగాన్ని పెంచినా, భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చూసుకోవడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశాలలో ఒకటి.ఈ ప్రాజెక్టు పూర్తయితే, కేవలం ప్రయాణ సౌలభ్యాన్ని మాత్రమే కాక, ఈ రెండు ప్రాంతాలు కూడా అభివృద్ధిలో గణనీయంగా మెరుగుపడతాయని అంచనా వేస్తున్నారు. దూరం, సమయం తగ్గడం వల్ల రియల్ ఎస్టేట్ రంగం బాగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. అంతేకాక ఈ రెండు నగరాలతో పాటు మార్గం వెంబడి పెట్టుబడులు కూడా పెద్దఎత్తున తరలి వస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద, ఈ కొత్త 6-లేన్ల రహదారి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వాణిజ్యం, ఆర్థిక వృద్ధి, ప్రజల ప్రయాణానికి మరింత సౌలభ్యం చేకూర్చనుంది. కీలకమైన మౌలిక సదుపాయాల మార్పుకు నాంది పలకనుంది.

# మారిపోనున్న హైదరాబాద్ రూపురేఖలు

## ఆరు నెలల్లో 922 కొత్త ప్రాజెక్టులు

హైదరాబాద్,అక్టోబరు 12 మొన్నటి వరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయిందన్నారు.. కొత్త ప్రాజెక్టులు ఏవీ రాడం లేదన్నారు. ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పడిపోయిందని వెల్లడించారు. హైడ్రా కారణంగా విశ్వనగరం ఇమేజ్ డ్యామేజ్ అవుతోందని పేర్కొన్నారు. కానీ, కాస్త ఓపిక పట్టారు. దీంతో హైదరాబాద్ నగరం రియల్ ఎస్టేట్ రంగం మళ్లీ పుంజుకుంది. విక్రయాల రేటు స్వల్పంగా పెరిగినా, నిర్మాణ అనుమతుల సంఖ్య చూస్తే మార్కెట్‌పై భారీ నమ్మకం పెరుగుతోందని స్పష్టమవుతోంది.2025 తొలి అర్ధభాగంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) మొత్తం 922 లేఅవుట్‌లు, ఆకాశహర్మ్యాల ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసింది. ఇదే వేగం కొనసాగితే, సంవత్సరం చివరి నాటికి అది 1,800కు పైగా చేరే అవకాశం ఉందని నగర ప్రణాళికా అధికారుల అంచనా. ఈ అప్రూవల్స్ ప్రధానంగా సమతుల్యంగా విస్తరిన ప్రాంతాలకు కేంద్రీకృతమవుతున్నాయి.

? ఐటీ కారిడార్ (గచ్చిబౌలి, నానకరాం గుడా, కోండాపూర్)

? శంషాబాద్, మెడ్చల్, శంకరపల్లి

? ఘట్‌కేసర్ వంటి పరిసర ప్రాంతాలు

హైదరాబాద్‌లో మెట్రో ఫేజ్?2, ఔటర్ రింగ్ రోడ్ అప్‌గ్రేడ్‌లు, రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణం వంటి పెద్ద ప్రాజెక్టులు రియల్ ఎస్టేట్ వేగాన్ని పెంచుతున్నాయి. వీటితో పాటు "ట్రిపుల్ ఆర్ ప్రాజెక్ట్"లు, కొత్త ఇండస్ట్రియల్ కారిడార్‌లు, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలు కూడా రియల్ ఎస్టేట్ వృద్ధికి బలమైన నేపథ్యాన్ని అందిస్తున్నాయి.సమగ్ర ప్రణాళిక, వేగవంతమైన అనుమతులు, నిరంతర మౌలిక వసతుల విస్తరణతో హైదరాబాద్ ఇప్పుడు దక్షిణ భారతదేశంలో ప్రధాన రియల్ ఎస్టేట్ కేంద్రంగా మరింత స్థిరపడుతోంది. ప్రాజెక్టు అప్రూవల్స్ సంఖ్య ఈ నగరం భవిష్యత్ నగర మోడల్‌గా ఎదుగుతున్నదని సూచిస్తోంది.ప్రస్తుత అప్రూవల్స్ కేవలం నిర్మాణ దశకే పరిమితం కావడం లేదు.. ఇవి దీర్ఘకాల నగర విస్తరణకు మార్గం చూపిస్తున్నాయి. మధ్యతరగతి కొనుగోలుదారులకు సరసమైన ధరల్లో గృహాలు అందుబాటులో ఉంటే, రాబోయే కాలంలో డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఉప్పల్ నుంచి మెహిదీపట్నం వరకు..

విశ్వనగరంగా అభివృద్ధి చెందిన హైదరాబాద్‌ను నిత్య నూతనంగా ఉంచేందుకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు, పెట్టుబడులను ఆకర్షించేందుకు పాలకులు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు.

ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నగరంలో రద్దీ తగ్గింపుపై దృష్టిపెట్టింది. ఈ క్రమంలో ఫోర్త్ సిటీ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. మూసీ పునరుజ్జీవం కోసం ప్రణాళిక రూపొందించారు. తాజాగా నగరంలో పెరుగుతున్న వాహన రద్దీ, ప్రమాదాల నేపథ్యంలో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలోని ట్రిపుల్‌ఎటీ?హైదరాబాద్ సంస్థ రద్దీ కూడళ్లపై తాత్కాలిక, దీర్ఘకాలిక పరిష్కారాల కోసం అధ్యయనం ప్రారంభించింది. ఇప్పటికే 21 అత్యధిక ట్రాఫిక్ పాయింట్లను గుర్తించగా, మరిన్ని ప్రాంతాలను పరిశీలించి నివేదిక సమర్పించనుంది. ఈ ప్రాంతాల్లో స్కైవేలు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్‌లు నిర్మించేలా ప్రణాళిక రూపొందిస్తారు.ఉప్పల్ జంక్షన్‌లో ట్రాఫిక్‌ను తగ్గిస్తూ మెట్రో స్టేషన్‌తో అనుసంధానించబడిన ఫుట్‌వే ఇప్పటికే మంచి ఫలితాలు ఇస్తోంది. ప్రస్తుతం మెహిదీపట్నంలో స్కైవే పనులు కొనసాగుతున్నాయి. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జేఎన్టీయూ జంక్షన్ వద్ద సర్వేలు ప్రారంభమయ్యాయి. త్వరలో మియాపూర్, ఐకియా, ఎల్బీనగర్, ఐటీ కారిడార్‌లోని 10?15 కీలక కూడళ్లలో కూడా స్కైవేలు అమలుకాబోతున్నాయి.నగరంలో రద్దీ ప్రాంతాల సంఖ్య అధికంగా ఉండగా, ప్రభుత్వ నిధులపై మాత్రమే ఆధారపడకూడదని హెచ్ఎండీఏ భావిస్తోంది. కొన్నిచోట్ల పీపీపీ విధానంలో నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుల్లో మాల్స్, ఐటీ భవనాలు, మెట్రో స్టేషన్లతో నేరుగా కలుపుకునే మార్గాలు ఏర్పాటు చేయడం లక్ష్యం. ఇది పాదచారుల కదలిక సులభతరం చేయడంతో పాటు ట్రాఫిక్ ఒత్తిడిని గణనీయంగా తగ్గిస్తుంది.

గత ఏడాది నగరంలో నమోదైన 1,032 పాదచారుల ప్రమాదాల్లో 400 మంది మృ చెందగా, 775 మంది గాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల్లో 42 శాతం పాదచారులే ఉండటం ఈ ప్రాజెక్టులకు ప్రేరణగా మారింది. ప్రత్యేకంగా ఐటీ కారిడార్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ వరకు జరిగిన ప్రమాదాల్లో 190 మంది పాదచారులు ప్రాణాలు కోల్పోవడం అధికారులు మేల్కొన్నారు.పొడవైన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రోడ్లు దాటే ప్రమాదం నుంచి బయటపడటానికి లిఫ్టులు, ఎస్కలేటర్లతో కూడిన ఆధునిక స్కైవేలు ప్రజలకు ఉపశమనం కలిగించనున్నాయి. పాదచారుల రవాణా భద్రతను కాపాడుతూ, స్మార్ట్ సిటీ లక్ష్యానికి చేరువ కాగలదన్న ఆశతో ఈ ప్రాజెక్టులు త్వరలో రూపుదిద్దుకోనున్నాయి.

# మద్యం టెండర్లు స్పందన కరువు

హైదరాబాద్, అక్టోబరు 12 తెలంగాణలో మద్యం దుకాణాల టెండర్లకు స్పందన కరువైంది. గతంలో వేల సంఖ్యలో అప్లికేషన్లు రాగా.. ఇప్పుడు వందలు కూడా దాటని పరిస్థితి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2023లో 8 వేల 128 అప్లికేషన్లు రాగా.. ఈసారి ఇప్పటివరకు వచ్చింది 278 అప్లికేషన్స్ మాత్రమే. వనపర్తి జిల్లాలో 36 దుకాణాలకు 20 మంది మాత్రమే టెండర్ వేశారు. 25 దుకాణాలకు ఒక్కటంటే ఒక్క టెండర్ కూడా దాఖలు కాలేదు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 287 షాపులకు గాను 315 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గతేడాది ఇదే జిల్లాలో 10 వేల 734 మంది టెండర్ వేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 243 వైన్ షాపులకు ఇప్పటివరకు 411 దరఖాస్తులు వచ్చాయి. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి.మద్యం షాపులకు ఈ నెల 30తో గడువు ముగియనుండడంతో గత నెల 25న ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నెల 18వరకు టెండర్లకు గడువు. ఈ నెల 23న మద్యం షాపులకు డ్రా తీయనున్నారు. అంటే.. టెండర్లకు కేవలం ఐదు రోజులే సమయం ఉంది. అయినప్పటికీ వ్యాపారులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు.టెండర్లకు ఇంకా 3 రోజులే గడువు మిగిలి ఉండడంతో టెండర్ల సంఖ్య పెంచేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. మంచి రోజు, తిథిల పేరుతో ఎక్సైజ్ సిబ్బంది వాట్సప్ స్టేటస్‌లు పెడుతున్నారు. గతంలో టెండర్లు వేసిన వారికి ఫోన్లు చేసి టెండర్ల గురించి చెప్తున్నారు.లిక్కర్ టెండర్లకు ఆసక్తి చూపకపోవడానికి పలు కారణాలు ఉన్నాయని వ్యాపార వర్గాల్లో చర్చ జరుగుతోంది. టెండర్ ఫీజు గతంలో రెండు లక్షలు ఉండేది. ఇప్పుడు మూడు లక్షలకు పెంచడం ఒక కారణమైతే.. మద్యం షాపులకు ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించిన సమయంలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ విడుదల చేయడం మరో కారణం. ఇప్పుడు ఎన్నికలు పెండింగ్‌లో పడ్డాయి. కోడ్ తొలగిపోయింది. దీంతో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# శ్రీశైలంలో లంకా దినకర్ ప్రత్యేక పూజలు

శ్రీశైలం ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ సోమవారం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి దర్శనం చేసుకున్నారు. తరువాత అయన మాట్లాడుతూ రం ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం వికసిత్ భారత్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయం స్వర్ణ ఆంధ్ర లో " వికసిత శ్రీశైలం " గా ఈ పుణ్య క్షేత్రం విరాజిల్లాలని పరమ శివుడిని, భ్రమరాంబ మాతను కోరుకున్నానని తెలిపారు.

లంకా దినకర్ మాట్లాడుతూ శ్రీశైలం దేవస్థానం ఆలయ కమిటీ చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న పోతుగుంట రమేష్ నాయుడు, ఇతర బోర్డ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 16 వ తేదీ శ్రీశైలం క్షేత్రం విచ్చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆతిథ్యంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి దర్శనం చేసుకోవడానికి అధికారులు ఏర్పాట్లు చక్కగా చేస్తున్నారని అన్నారు. శ్రీశైలం పుణ్య క్షేత్రాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో డబుల్ ఇంజన్ సర్కార్ పని చేస్తుందని లంకా దినకర్ తెలిపారు.

# భూముల ధరలకు రెక్కలు

హైదరాబాద్, అక్టోబరు 12 దేశంలో కొన్ని నెలలుగా బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. దీంతో పేదల సంగతి అటుంచితే ఇప్పుడు మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులో లేకుండా పోయింది. బంగారం ఇప్పుడు ధనవంతులకు మాత్రమే అన్నట్లు పరిస్థితి మారింది. ఇక భూముల ధరలు కూడా ఇలాగే మారుతున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత, జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత భూముల ధరలు భారీగా పెరిగాయి. గత ప్రభుత్వం కూడా భూముల విలువను పెంచింది. దీంతో బంగారం లాగానే భూములు పేదలకు దూరమవుతున్నాయి. ప్రస్తుతం మధ్య తరగతికి అందుబాటులోనే ఉన్నాయి. కానీ తాజా పరిస్థితి చూస్తే మధ్య తరగతికి కూడా భూమి కొనే శక్తి లేకుండా పోయే ప్రమాదం కనిపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఆదాయం కోసం తీసుకునే నిర్ణయంతో మధ్య తరగతికి భారంగా మారనుంది.తెలంగాణ రాష్ట్రం ఆస్తుల మార్కెట్ రేట్లను సమకాలీన విలువలకు సరిపరచడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వెలుపల, రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) సరిహద్దుల్లోపల, భూమి విలువలు సగటున 30% నుంచి 50% వరకు ఎగబాకనున్నాయి. ఫ్లాట్లు, అపార్ట్‌మెంట్ల విషయంలో ఈ పెరుగుదల 50% దాటవచ్చు, కొన్ని ప్రదేశాల్లో 100% నుంచి 400% వరకు కూడా చేరుకోవచ్చు. ఈ మార్పులు ఏప్రిల్ 1, 2026 నుంచి అమలులోకి వచ్చే అవకాశం ఉంది. దీని ద్వారా స్టాంప్, రిజిస్ట్రేషన్ విభాగం అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదనలు ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరి, ఆమోదం కోసం వేచి ఉన్నాయి.రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడమే ఈ సవరణకు ముఖ్య కారణం. గత ఏడాది రిజిస్ట్రేషన్ ఆదాయం లక్ష్యాన్ని చేరుకోలేదు, కాబట్టి ఈ మార్పులతో రూ.10 వేల కోట్లకు పైగా అదనపు నిధులు సమకూరవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల్లో, భూమి సముపార్జన ధరలు, బ్యాంకు అంచనాలు, బహిరంగ వేలాల ఆధారంగా విలువలను నిర్ణయించాలని సూచించారు. ఇది రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, పారదర్శకతను పెంచుతుంది, దీని వల్ల దేశీయ, విదేశీ పెట్టుబడులు పెరగవచ్చుభూముల ధరల పెంపు సామాన్యులకు భారమవుతాయి, ముఖ్యంగా గాచిబౌలి, కొండాపూర్, మహేశ్వరం వంటి ప్రాంతాల్లో భూమి కొనుగోలు ఖరీదైనదవుతుంది. అయితే, ఇది మార్కెట్‌ను స్థిరపరుస్తుంది, తప్పుడు లావాదేవీలను అరికడుతుంది. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పూర్తికి సంబంధించి భూమి విలువలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇది పట్టణాభివృద్ధికి దోహదపడుతుంది. పెట్టుబడిదారులు ముందుగానే చర్యలు తీసుకుంటే లాభాలు పొందవచ్చు. కానీ చిన్న రైతులు, మధ్యతరగతి కుటుంబాలు ఒత్తిడిని ఎదుర్కోవచ్చు.గతంలో ఎన్నికలు, ఆర్థిక మందగమనం వల్ల ఆలస్యమైన ఈ ప్రక్రియ, ఇప్పుడు ఆర్థిక పునరుద్ధరణకు ఉపయోగపడుతుంది.

అయితే, అధిక పెరుగుదల వల్ల రియల్ ఎస్టేట్ మందగించకుండా చూడాలి, దీని కోసం ప్రభుత్వం లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్‌లలో డిస్కౌంట్లు ఇవ్వవచ్చు.

# ప్రైవేట్ మిల్లర్ల దోపిడీ

నిజామాబాద్, అక్టోబరు 12 వడ్లను ఆరబెట్టే స్థలాలు లేక రైతులు ప్రైవేటు మిల్లర్లను ఆశ్రయిస్తూ పచ్చి వడ్లను అమ్ముతున్నారు. జిల్లాలో కురుస్తున్న వర్షాలతో వడ్లను నిల్వ చేయలేక, తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించి మిల్లర్లు క్వింటాల్‌కి రూ.1,950 మాత్రమే ఇస్తున్నారు. దీనికితోడు నాలుగున్నర కిలోల తరుగు తీస్తున్నారు. లోకల్ ఏజెంట్లకు రూ.100 కమిషన్ చెల్లించి, పేమెంట్ కోసం నెల రోజుల గడువు విధిస్తున్నారు. వెంటనే డబ్బులు కావాలంటే రూ.1,000కి రూ.200 కటింగ్ చేస్తూ దోచేస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో కమిషన్ ఏజెంట్లను నియమించి సుమారు లక్ష క్వింటాళ్ల వడ్లు సేకరించారుఈసారి అధిక వర్షాలు రైతులను ముంచాయి. జిల్లాలో 5.60 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, అధికంగా 4.42 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించడంతో 4 లక్షల ఎకరాల్లో సన్న వడ్లు సాగు చేశారు. సాగునీరు, బోర్లకు కరెంట్ సరఫరా మెరుగుపడటంతో వ్యవసాయ భూములన్నీ సాగులోకి వచ్చాయి. గత నెలలో కురిసిన భారీ వర్షాలతో 28,131 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. మిగతా చోట్ల వర్షాల కారణంగా దిగుబడి తగ్గింది. ఎకరానికి 40 బస్తాల దిగుబడి రావాల్సి ఉండగా, 35 బస్తాలకు మించలేదు. బోధన్ డివిజన్‌లోని 10 మండలాల్లో 20 రోజుల కిందే కోతలు ప్రారంభమయ్యాయి. వరుస వర్షాలు, తుఫాన్ హెచ్చరికలు అన్నదాతలను కలవరపెడుతున్నాయి. ప్రభుత్వ ధాన్యం సేకరణపై ప్రైవేట్ మిల్లర్ల ప్రభావం పడుతోంది. జిల్లా సివిల్ సప్లయ్స్ శాఖ అధికారులు 12.5 లక్షల మెట్రిక్ టన్నుల వడ్ల దిగుబడి అంచనా వేయగా, అందులో 9 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంతో మొత్తం 661 సెంటర్లు తెరవనున్నారు. ఇప్పటికే బోధన్ డివిజన్‌లోని 108 సెంటర్లు ప్రారంభమయ్యాయి. రైతులకు 17 శాతం తేమతో 'ఏ' గ్రేడ్ వడ్లు క్వింటాల్?కు ధర రూ.2,389, కామన్ రకం క్వింటాల్?కు రూ.2,369 రేటు నిర్ణయించగా, సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తోంది. వర్షాల భయం, కల్లాల కొరతతో రైతులు ప్రైవేట్ మిల్లర్ల వైపు మొగ్గు చూపుతున్నారు.

# పొంగులేటిపై వరంగల్ మంత్రులు గరం..గరం..


వరంగల్, అక్టోబరు 12 మంత్రుల మధ్య వివాదం ముదురుతోంది. వరంగల్ ఎపిసోడ్ కొత్త టర్న్ తీసుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ ఫిర్యాదు చేశారు.తెలంగాణ మంత్రుల మధ్య చెలరేగిన వివాదంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మంత్రుల మధ్య మనస్పర్థలు తమ కుటుంబ సమస్య లాంటిదన్నారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ తనతో మాట్లాడారని తెలిపారు. సమాచారం లోపం వల్ల చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయని, వాటిని పెద్దవి చేసి చూపొద్దని కోరారు. సీఎం రేవంత్ తో మాట్లాడి అన్ని సమస్యలను పరిష్కరిస్తానని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.మంత్రి పొంగులేటిపై ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ తనకు ఫిర్యాదు చేశారని తెలిపిన మహేశ్ కుమార్ గౌడ్.. ఈ సమస్యను తాను, సీఎం రేవంత్ పరిష్కరిస్తామన్నారు.వరంగల్ ఎపిసోడ్ కొత్త టర్న్ తీసుకుంది. నిన్నటివరకు కొండా సురేఖ.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఫిర్యాదు ఇచ్చారని భావించారు. కానీ, కొండా సురేఖతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన సీతక్క కూడా కంప్లైంట్ ఇచ్చినట్లు పీసీసీ చీఫ్ తెలిపారు. మేడారం జాతరకు సంబంధించిన అంశంలో మంత్రుల మధ్య వివాదం తలెత్తింది. మేడారం జాతర పూర్తిగా సీతక్క నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. కొండా సురేఖ దేవాదాయ శాఖ పరిధిలోకి వస్తుంది.ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి ఇంఛార్జ్ మంత్రి హోదాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్కడ దాదాపు 71 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులను తన అనుచరులకు కట్టబెట్టాలని ప్లాన్ చేశారని మహిళా మంత్రులు ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చే పనులకు సంబంధించి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నారు అంటూ కంప్లైంట్ ఇచ్చారు. మంత్రి పొంగులేటిపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖ రాయడంతో పాటు పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ కి ఫిర్యాదు చేశారు మంత్రి కొండా సురేఖ.దీనిపై స్పందించిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. సీఎంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు.

మంత్రుల మధ్య టెండర్ల వార్ తెరపైకి..

మేడారం మాస్టర్?ప్లాన్‌లో భాగంగా కొనసాగుతున్న పనులను మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రుల మధ్య టెండర్ల వార్ తెరపైకి రావటంతో పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ఇద్దరు మంత్రుల మధ్య పంచాయితీ వెనుక మరో కారణం కూడా ఉందన్న టాక్ వినిపిస్తోంది. కాంట్రాక్ట్ పంపకాల్లో తేడాలవల్లే విషయం రచ్చకెక్కిందనే టాక్ నడుస్తోంది.తన జిల్లాలో..పైగా తన శాఖలో జరిగే పనుల్లో పొంగులేటి జోక్యం ఏంటని సన్నిహితుల దగ్గర కొండా సురేఖ వాపోతున్నారట. ఇదే విషయంలో అంతర్గత పోరు కాస్త ఇప్పుడు రచ్చకెక్కినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ మధ్యే మంత్రి పొన్నం చేసిన దున్నపోతు కామెంట్స్‌పై పెద్ద దుమారమే లేచింది. దళిత సంఘాలు, మంత్రి అడ్లూరి డిమాండ్‌తో పెద్ద రచ్చ అయింది.దీంతో పీసీసీ చీఫ్ ఇద్దరు మంత్రులతో మాట్లాడి..పొన్నంతోక్షమాపణ చెప్పించి..అందరూ కలిసి టిఫిన్ చేసి ఇష్యూ సమసిపోయినట్లు చెప్పుకొచ్చారు. ఆ ఇష్యూ అలా చల్లబడ్డదో లేదో ఒక్కరోజుగ్యాప్లోనేమంత్రులు పొంగులేటి, కొండా సురేఖవార్‌వెలుగులోకి వచ్చింది. మరి ఈ వివాదానికిపార్టీ పెద్దలు, సీఎం రేవంత్‌ఎలా ఫుల్ స్టాప్ పెడుతారో చూడాలి మరి.కాగా, ఇటీవల మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం విషయంలోనూ మహేశ్ కుమార్ గౌడ్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించారు. మంత్రులు పొన్నం, అడ్లూరి మధ్య రాజీ కుదర్చడంలో ఆయన కీ రోల్ ప్లే చేశారు.

# కొండా లక్ష్మారెడ్డి మృతి పట్ల సీఎం రేవంత్

## సంతాపం



హైదరాబాద్ సీనియర్ నాయకుడు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. ప్రజాసేవలో వారిది సుదీర్ఘ ప్రస్థానమని స్మరించుకున్నారు. జర్నలిజంపై ఆసక్తితో ఎన్ఎసె?స్ వార్తా సంస్థను స్థాపించిన లక్ష్మారెడ్డి గారు, హైదరాబాద్ ప్రెస్క్లబ్ అధ్యక్షుడిగా కూడా సేవలందించిన విషయాన్ని గుర్తుచేశారు. కొండా లక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులు, అభిమానులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మానసిక ఆరోగ్యానికి హిప్నోథెరపీ అవసరం

## అపోలో వర్సిటీ వీసీ డా. హెచ్. వినోద్ భట్



చిత్తూరు, అక్టోబర్ 13 మానసిక ఆరోగ్యాన్ని కాపాడటానికి శాస్త్రీయ పద్ధతులైన హిప్నోథెరపీ వంటి థెరపీలు కీలకమని ది అపోలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ అన్నారు.చిత్తూరు మురకంబట్టు సాకేతలోని ది అపోలో యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ? సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమైన రెండు రోజుల "అడ్వాన్స్‌డ్ లెవల్ ఆఫ్ క్లినికల్ హిప్నోథెరపీ" జాతీయ వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ? "నేటి వేగవంతమైన జీవనశైలిలో మానసిక ఆరోగ్య ప్రాధాన్యం మరింత పెరిగింది. హిప్నోథెరపీ మానసిక ఒత్తిడి, భయాలు, ఆందోళనలను తగ్గించడంలో, వ్యక్తిలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడంలో సహకరిస్తుంది" అన్నారు."వైద్య రంగంలో సైకాలజీ అనేది అత్యంత కీలకం. ఆపరేషన్ ముందు రోగికి మనోధైర్యం కల్పించడం, విశ్వాసాన్ని పెంచడం వంటి అంశాల్లో కౌన్సెలింగ్ పాత్ర విశేషం. సైకాలజీ విభాగంలో పరిశోధనలు పెరగాలి. సైన్స్ ఆధారిత కౌన్సెలింగ్ నైపుణ్యాల అభివృద్ధికి అపోలో యూనివర్సిటీ అగ్రగామిగా ముందుకు సాగుతోంది" అని డా. భట్ పేర్కొన్నారు.సేలం పెరియార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్. ఖదిరవన్ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని హిప్నోథెరపీ సాంకేతికతలు, నైతిక అంశాలపై అవగాహన కల్పించారు. వర్క్‌షాప్‌లో వర్సిటీ సైకాలజీ విభాగం సీనియర్ ప్రొఫెసర్ భాస్కర్‌నాయుడు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ విజయ్, వివిధ యూనివర్సిటీల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ ప్రమాణాల దినోత్సవం




ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని (వరల్డ్ స్టాండర్డ్స్ డే) ప్రతి సంవత్సరం అక్టోబరు 14న నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాలలో ప్రమాణాలను నిర్ణయించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఏఎస్ఎంఈ), ఇంటర్నేషనల్ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్ (ఐఈసీ), ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ), ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయు), ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఈఈఈ), ఇంటర్నెట్ ఇంజనీరింగ్ టాస్క్ ఫోర్స్ (ఐఈటీఎఫ్) వంటి ప్రమాణాల అభివృద్ధి సంస్థలలో స్వచ్ఛంద ప్రమాణాలను అభివృద్ధి చేసే వేలాది మంది నిపుణుల కృషిని గుర్తుచేసుకుంటారు.1946, అక్టోబరు 14న లండన్‌లో జరిగిన సమావేశంలో 25 దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగదారులకు ప్రామాణికమైన, నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణిక సంస్థను ఏర్పాటుచేసుకోవాలని నిర్ణయించారు. దానికి గుర్తుగా అక్టోబరు 14న పంచ ప్రమాణాల దినోత్సవం జరుపబడుతుంది. ఒక సంవత్సరం తరువాత అంతర్జాతీయ ప్రమాణిక సంస్థ ఏర్పడినప్పటికీ, 1970 వరకు మొదటి ప్రపంచ ప్రమాణాల దినోత్సవం జరుపుకోలేదు. ప్రస్తుతం ఈ సంస్థలో 125 సభ్యదేశాలు ఉన్నాయి. ప్రామాణీకరణ యొక్క ప్రాముఖ్యత గురించి పరిశ్రమలు, వినియోగదారులలో అవగాహన పెంచుతారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలోని జాతీయ సంస్థలు వేరువరు రోజుల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. 2014లో యునైటెడ్ స్టేట్స్ 2014, అక్టోబరు 23న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించింది. కెనడా దేశపు జాతీయ అక్రెడిటేషన్ బాడీ అయిన స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా (ఎస్.సి.సి) అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2012లో స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అక్టోబరు 12 శుక్రవారం రోజున ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంది.1947లో భారతదేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ చట్టాన్ని ఆమోదించి దానిని శాసనపరమైన సంస్థగా మార్చి, ఐ.ఎస్.ఐ ముద్రను ప్రకటించారు. 1947లోనే భారతీయ ప్రమాణాల సంస్థ తొలిసారిగా బట్టలకు, ఇంజనీరింగ్‌కు రెండు విభాగాలను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ మొదటగా మన జాతీయ పతాకం ఎంత పొడవు, వెడల్పు ఉండాలో నిర్ణయించింది. 1951లో ఆనాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సంస్థ కార్యాలయంలో దీనిని అందుకున్నాడు.

# కాలువలోకి దూసుకుపోయిన కారు

## ప్రయాణికులు సురక్షితం



ఏలూరు కుక్కునూరు గ్రామ శివారులో కారు అదుపుతప్పి కల్వర్టును ఢీ కొట్టి కాలవలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదం లో కారులో ఉన్న భార్యభర్తలు సురక్షితం గా బయటపడ్డారు. రాజమండ్రి నుంచి చర్ల వెళ్తుండగా ఘటన జరిగింది.

# జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ నామినేషన్కు

## అన్ని ఏర్పాట్లు పూర్తి

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరగనున్న బై ఎలక్షన్ నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా షేక్పేట్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ సీపీ ఇక్బాల్, వెస్ట్ జోన్ డీసీపీ శ్రీనివాస్, బంజారాహిల్స్, పంజాగుట్ట ఏసీపీలు పరిస్థితిని సమీక్షించారు. నామినేషన్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు.

నామినేషన్ కేంద్రం వద్దకు వచ్చే వాహనాలను 100 మీటర్ల దూరంలోనే నిలిపివేయాలని సూచించారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థులు, ప్రతినిధులు పోలీసులు సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు

# ఓట్ చోరీని అడ్డుకుందాం.. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం..

## ఓట్ చోరీ పేరిట సంతకాల సేకరణ.

జమ్మికుంట, సోమవారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలో ఏఐసీసీ , పిసిసి , డిసిసి, మరియు హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు, పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అవగాహన పెంచేందుకు "ఓట్ చోరీ" పేరిట సంతకాల సేకరణ కార్యక్రమం, ప్రదర్శనలు నిర్వహిస్తోంది. ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రమైన హక్కు. ప్రజల ఓటుతోనే ప్రభుత్వం ఏర్పడుతుంది. కానీ దేశంలో ఎన్నికల సమయంలో ఓట్లు చోరీ చేయడం, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయని.ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఓటు చోరీతో దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలతో దేశ ప్రజలను దయనీయమైన స్థితిలోకి నెడుతుందని.ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు. కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ప్రజల ఓటు విలువను కాపాడే దిశగా మా పార్టీ ఈ అవగాహన కార్యక్రమం ప్రారంభించిందన్నారు.మా లక్ష్యం ప్రతి ఓటరికి తన ఓటు విలువను గుర్తు చేయడం, దాన్ని కాపాడుకోవడం. ప్రజాస్వామ్యం బలపడాలంటే ఎన్నికలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరగాలనిఅందుకే "ఓటు చోరీ ఆపు, ప్రజాస్వామ్యాన్ని రక్షించు, అనే నినాదంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఈ అవగాహన సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో:-కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, మేష రాజయ్య, గోరుకుంట్ల స్వామి, మర్రి వీరారెడ్డి, మూడెడ్ల రమేష్, భోగం సాయిరాం, మేకల సురేష్, గుడిశాల పరమేశ్వర్, పెద్ది శివకుమార్, మారేపల్లి ప్రశాంత్, గొడుగు మానస, రేణిగుంట్ల రవీందర్, గూడెపు ఓదెలు, గంగారం మహేష్, భోగం చిరంజీవి, భోగం పృధ్వి, జక్కు కుమార్, దంసాని తిరుపతి, రాజేందర్, బొమ్మిడి సతీష్, సప్పి రవి, మొగిలిపాక శ్రీనివాస్, బుర్ర విజయ్ కుమార్, పైడిపల్లి దేవేందర్, జంగం కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు..

# రాయుడు చావులో మా ప్రమేయం లేదు

## కోటా వినూత

తిరుపతి జనసేన బహిష్కృత నాయకురాలు కోట వినుత సెల్ఫీ వీడియో విడుదల చేసారు. మనసునిండా పుట్టెడు బాధ ఉంది. చేయని తప్పుకు జైలుకు వెళ్లిన బాధ లేక పోయినామేము చంపామని ప్రచారం చేయడం చాలా బాధ కలిగిస్తోంది. రాయుడు చావులో మా ప్రమేయం లేదని కోర్టు భావించింది. కాబట్టే 19 రోజుల్లో బెయిలు ఇచ్చిందని అన్నారు.నెల రోజుల్లోనే కేసులలో ఉన్న వారందరికీ బెయిల్ వచ్చింది. విదేశాల్లో లక్షల జీతాలు వదులుకొని రాజకీయాల్లోకి వచ్చింది ప్రజలకు సేవ చేయడానికే మనుషుల ప్రాణాలను తీసేందుకు కాదు. అలాంటి మనస్తత్వం మాది కాదు. ఎలాంటి సంబంధం లేదని ఈ కేసులో క్లీన్ చిట్ తో బయటకు వస్తాం. చెన్నై కోర్టులో విచారణ జరుగుతున్నందున ఎక్కువ మాట్లాడలేను. ఏ తప్పు చేయలేదు. నిజ నిజాలు శివయ్యకు తెలుసు. ధైర్యంగా పోరాడుతాం. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను లవడానికిప్రయత్నిస్తున్నాను...కాబట్టి మీడియా ముందుకు రాలేక పోతున్నాను. త్వరలో అన్ని ఆధారాలతో మీడియా ముందుకు వస్తాను.న్యాయం ఎప్పటికైనా గెలుస్తుంది.సత్యమేవ జయతే అని అన్నారు.

# పోలీస్ సిబ్బందికి కిట్ ఆర్టికల్స్ పంపిణీ చేసిన సిపి.



గోదావరిఖని :రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ సిబ్బందికి చలి, వర్షానికి, ఉన్ని దుప్పటి, వులేన్ జాకెట్, కాటన్ టీ-షర్ట్, రెయిన్ కోట్', 'స్పెషల్ పార్టీ సిబ్బంది కోసం హవర్ సాక్స్ (వాటర్ ప్రూఫ్) లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సిబ్బందికి అందజేశారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే పోలీసుల సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత నిస్తామని, వాతావరణ మార్పులు, శ్రమతో కూడిన విధులను దృష్టిలో ఉంచుకుని ఈ వస్తువులను అందించినట్లు సీపీ తెలిపారు. ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యం తో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీపీ సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా


## గా కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం



ఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ సోమవారం ఉదయం 8.45 నిమిషాలకు ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లో గల సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సమాచార శాఖ సంచాలకులుగా ఉన్న హిమాన్షు శుక్లా శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా నెల్లూరు కలెక్టర్ గా ప్రభుత్వం బదిలీ చేసిన అనంతరం ప్రఖర్ జైన్ కు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అధారిటీ కమిషనర్ గా ఉన్న కె.ఎస్. విశ్వనాథన్ ను సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు గా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. గతం లో ఆయన అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ గా, నరసాపురం సబ్ కలెక్టర్ గా, ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్ కు సమాచార శాఖ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాఖ కార్యకలాపాలు, నిర్వర్తిస్తున్న విధులపై అధికారులతో నూతన సంచాలకులు సమీక్షించారు.

# టేకు చెట్లు నరికాడు పోలీసు శునకానికి

## దొరికిపోయడు



మంచిర్యాల తానిమడుగు బీట్ పరిధిలో టేకు చెట్లు నరికినారన్న విశ్వసనీయ సమాచారం ఆధారంగా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తాళ్ళపేట్ పర్యవేక్షణలో రేంజ్ సిబ్బంది మరియు డాగ్ స్క్వాడ్ బృందం కలిసి తానిమడుగు బీట్లోని 394వ కంపార్ట్మెంట్లో తనిఖీ నిర్వహించారు. అక్కడ నరికిన టేకు చెట్ల వద్ద లభించిన ఆధారాలను డాగ్ హంటర్కు వాసన చూపించగా, అది సుమారు 4 కిలోమీటర్ల దూరం వరకు ట్రాక్ చేస్తూ తానిమడుగు గ్రామంలోని పెందుర్ రాజేష్ అనే వ్యక్తి ఇంటివరకు చేరింది. ఆ ఇంటి వద్ద టేకు కలప కూడా లభించింది. తరువాత రాజేష్ను అదుపులోకి తీసుకుని విచారించగా, నేరాన్ని అంగీకరించాడు. తదుపరి కేసు నమోదు చేసి, నిందితుడిని లక్సెట్టిపేట్ కోర్టులో హాజరు పరచగా కోర్టు 12 రోజుల రిమాండ్ విధించింది.

# "మద్యం మాఫియా రాజ్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న టీడీపీ ప్రభుత్వం!"







ఎమ్మిగనూరు అక్టోబర్ 13 నకిలీ మద్యం వెనుక టీడీపీ ముసుగు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టిన చంద్రబాబు!""ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి ? చంద్రబాబు పాలనలో మద్యం మాఫియా ఉన్మాదం, వైసీపీ నిరసన ర్యాలీతో కదిలిన ఎమ్మిగనూరు ప్రజలు"వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం పిలుపు మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారి, రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారి మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోనీ పార్టీ కార్యాలయం నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు నిరసన తెలియజేసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ బుట్టా శివ నీలకంఠ , శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మరియు శ్రీ బుట్టా ప్రతులు మరియు నియోజకవర్గ స్థాయి నాయకులు కె. ఆర్ మురహరి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏలుతున్న ప్రభుత్వ పెద్దలు, రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచెత్తారు. ఎక్కడికక్కడ నకిలీ ఫ్యాక్టరీలు పెట్టి, కల్తీ మందు తయారుచేసి, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, వారికి అమ్మి అడ్డంగా కోట్ల రూపాయల సంపాదించుకున్న ఒక దారుణమైన మాఫియా కథ ఇటీవలే బటయపడింది. చిత్తూరు జిల్లా ఎక్కడో సరిహద్దు నియోజకవర్గం తంబళ్లపల్లె నియోజకవర్గం, ములకల చెరులో బయటపడ్డ టీడీపీ వాళ్ల కల్తీ ఫ్యాక్టరీ లింకులు.. తర్వాత బెజవాడలోనూ బయటపడ్డాయి. జరిగిన ఘటలను అన్నింటినీ ఒక చోట పేర్చి చూస్తే.., ఈ మాఫియా ఎంత విస్తారంగా ఉందో మనకు తెలుస్తుంది. కల్తీ మద్యాన్ని ఎలా తయారు చేస్తున్నారు, దానికి ముడిసరుకును ఎలా తెచ్చుకుంటున్నారు, అసలు బాటిళ్ల తరహాలోనే ఈ కల్తీ మందం బాటిళ్లను ఎలా తయారు చేస్తున్నారు, వాటి లేబుళ్లను ఎలా తయారు చేస్తున్నారు, అసలు బాటిళ్లలా ఫెర్ఫెక్ట్ సీళ్లు ఎలా వేస్తున్నారో రాష్ట్రం మొత్తం, దేశం మొత్త చూసింది. కాకలుతీరిన మాఫియా ముఠాలు మాత్రమే ఇలాంటి దందాను చేయగలవు. ఇలాంటి వ్యవహారాల్లో ఆరితేరిన తెగులుగుదేశం పార్టీ మనుషులు అత్యంత పగడ్బందీగా దీన్ని నడుపుతున్నారు. వాళ్లు చేసిన మద్యం అక్రమాలకు సంబంధించి ప్రతి ఆధారం కూడా ఫొటోలు సాక్షిగా, వీడియోల సాక్షిగా బయటపడింది ఇందులో బయటపడ్డ వాళ్లు ఎవరు గత ఎన్నికల్లో టీడీపీ నుంచి తంబళ్లపల్లె ఇన్ఛార్జిగా పోటీచేసిన దాసరపల్లి జయంద్రారెడ్డి, ఆయన బావమరిది గిరిధర్రెడ్డి, మరొక టీడీపీ నాయకుడు కట్టా సరేంద్ర నాయుడు, మరొక వ్యక్తి జనార్దనరావు వీళ్లంతా ఒక ముఠా వీళ్లు నకిలీ మద్యాన్ని తయారు చేయడం, రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న లిక్కర్ షాపులకు సప్లై చేయడం, వాళ్లు అక్కడ అమ్మడం, టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న బెల్టుషాపులకు సప్లై చేయడం ఇదంతా ఒక దందాలా కొనసాగుతోంది అందుకనే చంద్రబాబుగారు అధికారంలోకి రాగానే ప్రభుత్వం మద్యం దుకాణాల మీద బురదజల్లి, వాటిని లేపేశాడు మొత్తం లిక్కర్ వ్యాపారాన్ని తన మనుషుల చేతిలో పెట్టి, అటు ఆ దందా, ఇటు ఈ కల్తీ లిక్కర్ దందా రెండూ చేస్తున్నాడు ఆధారాలతో అడ్డంగా దొరికిపోయిన తర్వాత చంద్రబాబు ఇప్పుడు డైవర్షన్ గేమ్స్ ఆడుతున్నాడు అసలు జయచంద్రారెడ్డి తెలుగుదేశం మనిషే కాదు, ఈ నిందితులెవ్వరూ తెలుగుదేశం వాళ్లు కారు, వీళ్లంతా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోవర్డుటు అని ప్రచారం చేస్తున్నాడు.అంటే అడ్డంగా దొరికిపోయిన వాడ్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోవర్టు అంటాడు, దొరక్కపోతే వాడు చల్లగా ఈ కల్తీ మందు దందా చేస్తూ, దొరకలాగ నడుపుకుంటూ పోతాడు జయచంద్రారెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోవర్టు రెండు సంవత్సరాలుగా ఎందుకు తెలయలేదు? గతంలో టీడీపీ నుంచి ఎమ్మెల్యే చేసి, 2019లోకూడా టీడీపీ నుంచి పోటీచేసిన శంకర్యాదవ్కు టీడీపీ టిక్కెట్టు ఎందుకు ఇవ్వలేదు? దీనికి చంద్రబాబు సమాధానం చెప్పగలడా జయచంద్రారెడ్డికి ఏ బేసిస్ మీద టిక్కెట్లు వచ్చిందో చంద్రబాబుకు తెలియదా? వయా కిలారు రాజేష్, ఆతర్వాత లోకేష్ ఇదే కదా రూటు అంది అందరికీ తెలిసిందే కదా? శంకర్యాదవ్ దగ్గర డబ్బులు సరిపడా లేవు కాబట్టి, జయచంద్రారెడ్డి కట్టకట్టలు డబ్బులు ఇచ్చాడు కాబట్టి చంద్రబాబు ద్వారా లోకేష్ టిక్కెట్టు ఇప్పించాడు ఇది అందరికీ తెలిసిందే కదా? గడచిన ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వడానికి ముందే జయంద్రారెడ్డి ఒక్క బటన్తో రాజేష్కు కట్టకట్టలు పంపడం, ఆ కట్టలు లోకేష్కు చేరడం, లోకేష్ చేరుకున్నాయని నిర్ధారించుకున్న తర్వాత చంద్రబాబునాయుడు టిక్కెట్టు ఇవ్వడం. ఇదికదా వాస్తవం మరి వైయస్సార్సీపీ కోవర్టు అంటూ ఇప్పుడు ప్లే ఫిరాయించి ఎవర్ని మోసం చేద్దామని ఈ డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు పెద్దిరెడ్డిగారికి సన్నిహితుడైతే మీరెందుకు టిక్కెట్ ఇచ్చారు? పెద్దిరెడ్డ ఇతమ్ముడిమీద పోటీ ఎందుకు పెట్టారు? ఏడాదిన్నర తర్వాత మీకు కోవర్టుగా కనిపించాడా? అలా అయితే మా పార్టీనుంచి, మీరు డబ్బులు తీసుకుని టిక్కెట్లు ఇచ్చిన నెల్లూరు ఎంపీ వీపీఆర్ కూడా మా కోవర్టే, మాగుంట శ్రీనివాసులరెడ్డి మా కోటవర్టే. లావు కృష్ణదేవరాయులు మా కోవర్టే తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు మా కోవర్టేకోటంరెడ్డి శ్రీధర్రెడ్డి మా కోవర్టే. కొలుసు పార్థసారథి, రాం ప్రసాదర్రెడ్డి, అలాగే సుభాష్ ఈముగ్గురు మంత్రులూ మా కోవర్టులేనని చంద్రబాబు ఒప్పుకుంటున్నాడా? నీడన చూసి కూడా భయపడే చంద్రబాబు కోవర్టులను పెట్టుకుంటాడా? మీరు అడ్డంగా దొరికిపోయి, ఇలాటి పిచ్చి పిచ్చి కథలు చెప్తున్నారు మీరు ఎంత డిఫెన్స్లో ఉన్నారో అర్థం అవుతోంది వైయస్సార్సీపీకి చెందిన వారితో కలిసి ఆఫ్రికాలో ఈ కల్తీ లిక్కర్ కేసు నిందితులు వ్యాపారాలు చేశారు వారితో జయచంద్రారెడ్డికి సంబంధాలు ఉన్నాయంటూ ఇంకో డైవర్షన్ చేస్తున్నారు. ములకలచెరువు కల్తీ లిక్కర్ ఫ్యాక్టరీ ఆఫ్రికాలో ఉందా? ఆంధ్రప్రదేశ్లో ఉందా? ఇబ్రహీంపట్నం కల్తీ ఫ్యాక్టరీ ఆఫ్రికాలో ఉందా? ఆంధ్రప్రదేశ్లో ఉందా? తనకు ఆఫ్రికాలో డిస్టలరీలు ఉన్నాయని జయచంద్రారెడ్డి ఎన్నికల అఫడవిట్లోనే పెట్టారు ఆరోజు మీకు కనిపించలేదా ఈయన ఆఫ్రికాలో వ్యాపారాలు చేశాడని మీరు తప్పులు చేసి, తప్పించుకునేందుకు డ్రామాలు చేస్తారా? పోనీ ఇది పక్కనపెడదాం పాలకొల్లులో కల్తీ మద్యం ఎవరిది? ఏలూరులో పట్టుబడ్డ కల్తీమద్యం ఎవరిది? అమలాపురంలో పట్టుబడ్డ కల్తీమద్యం ఎవరిది? చివరకు అనకాపల్లి జిల్లా పరవాడలో పట్టుబడ్డ కల్తీ మద్యం ఎవరిది? అక్కడ టీడీపీ నాయకుడు రత్తలరాముకి ఆఫ్రికాలో సంబంధాలు లేవు కదా? ఆంధ్రాలో ఉన్న మన స్పీకర్ అయ్యన్నపాత్రుడిగారితో కదా సంబంధాలు ఉన్నాయి? మరి వీరు తయారు చేస్తున్న కల్తీమద్యం సంగతి ఏంటి? ఏలూరు జిల్లాకు చెందిన ఒక టీడీపీ నాయకుడు, డజన్లకొద్దీ కేసులున్న నాయకుడు, ఎవర్నిపడితే వారిని తిట్టి, కొట్టే నాయకుడు ఇప్పుడు దారుణంగా కల్తీ మద్యం దందా నడుపుతున్నాడు మరి అతను ఉన్నది ఆంధ్రాలోనే కదా? ఆఫ్రికాతో సంబంధాలు లేకుండానే అతడు ఎలా నడపగులుగుతున్నాడు ప్రభుత్వంలోనే ఉన్న మరొక పేకాట కింగ్, టీడీపీ నాయకుడు రేపల్లె ప్రాంతంలో ఇష్టాను సారం కల్తీమద్యం నడుపుతున్నాడు అతనూ ఆంధ్రాలోనే ఈ దందా చేస్తున్నాడు ఇప్పుడు జరుగుతున్న నేరాలన్నీ కూడా ఆంధ్రాలో జరుగుతున్నాయి. రామోజీరావు కొడుకు కిరణ్, ఆంధ్రజ్యోతి రాధా కృష్ణ చాలా కష్టాలుపడి తిమ్మిని బమ్మిని చేయడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నకిలీ మద్యాన్ని నియంత్రించాలన్న ఉద్దేశం ఉంటే, ములకలచెరువులో, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడినప్పుడే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి లిక్కర్ షాపులో సోదాలు చేసిది, బెల్టుషాపుల్లో తనిఖీలు చేసిది. పర్మిట్ రూమ్స్ తనిఖీలు చేసేది కల్తీ మందు సప్లై చైన్ మొత్తం బ్రేక్ చేసేవాళ్లు నియోజకవర్గాల వారీగా తనిఖీలు చేసి మొత్త కల్తీ మద్యం ఫ్యాక్టరీలను బయటకు తీసేవాళ్లు అలా ఎందుకు జరగలేదు? కారణం దీనికి గ్యాంగ్ లీడర్ చంద్రబాబునాయుడే చంద్రబాబు ఇలా డైవర్ట్ ఎందుకు చేస్తున్నాడో తెలియనిది కాదు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి నకిలీ యూనిట్లు ప్రతి నియోజకవర్గంలో ఉన్నాయి వాటినుంచి యథేచ్ఛగా లిక్కర్ షాపులకు, బెల్టుషాపులకు సప్లై అవుతోంది ఒక బాటిలోకోసం చేస్తున్న ఖర్చు కేవలం రూ.10లు మాత్రమే కాని వారికి బాటిల్ దగ్గర మిగులుతుంది ప్రతి ఏటా చూస్తే వేలాది కోట్ల దందా ఇది పై నుంచి కింది స్థాయి వరకూ పంచుకుంటున్నారు అందుకనే ఈమధ్యకాలంలో 99ల లిక్కర్ను, చీప్ లిక్కర్ను ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వం నియంత్రించింది ఉద్దేశ పూర్వకంగా ఆర్డర్లు నియంత్రిస్తున్నారు దీనికి కారణంగా వీటిస్థానంలో నకిలీ మద్యాన్ని ప్రవేశపెట్టడానికి వీలుగా వారి మాఫియా సదుపాయం, సౌలభ్యం కల్పించడమే దీనిపైకూడా సమగ్ర వివరాలతో మరోసారి ప్రజలముందుకు వస్తాం గతంలో ప్రభుత్వ ఆధీనంలో దుకాణాలు ఉండేవి ఫ్యాక్టరీలు తయారీ దగ్గరనుంచి కింద సప్లై వరకూ ప్రతిచోటా చెక్ ఉండేది కల్తీ మద్యాన్ని మధ్యలో చొప్పించడం అసంభవం ఇవాళ ప్రతి నాలుగైదు బాటిళ్లలో కూడా ఒక కల్తీ మద్యం బాటిల్ ఉంటోంది. అందుకే ప్రజలందరికీ విజ్ఞప్తిచేస్తున్నాం మద్యాన్ని తాగే అలవాటు ఉన్నవారు కాస్త జాగ్రత్తగా చూసుకోండి అటు ఇటూ అయితే ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది లివర్లు, కిడ్నీలు, ఇట్టే పాడైపోతాయి తస్మాత్ జాగ్రత్త పైగా లిక్కర్ కేసు నిందితుల్లో గతంలోకూడా నేరాలు ఉన్నాయి మీకు అత్యంత సన్నిహితుడైన కట్టా సరేంద్ర నాయుడు ఒక డబుల్ మర్డర్ కేసులో జీవిత శిక్షపడింది చివరకు 2016-17 మధ్య ఇదే చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టి మరీ విడుదలచేసింది అలాంటి వ్యక్తులను కల్తీ లిక్కర్ దందాకు వాడుకుంటున్నారు అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు, మునిసిపల్ వైస్ చైర్మన్ లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు,ఎంపీటీసీ లు,సర్పంచులు, రాష్ట్ర /జిల్లా/నియోజకవర్గ/పట్టణ /మండల/గ్రామ/కమిటీ సభ్యులు, అనుబంధ విభాగల సభ్యులు,మహిళలు, నాయకులు, కార్యకర్తలులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సుమారు 5 లక్షల రూపాల టపాసులు పట్టుకున్న తిరుచానూరు పోలీసులు



తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తనపల్లి గ్రామం సమీపం లో 12వ తరికన రాత్రి కొల్లు దామోదరరెడ్డి(63) తండ్రి లేట్ చెంగా రెడ్డి, ఒక రేకుల షెడ్ ను బాడుగకు తీసుకొని షెడ్ నందు అక్రమముగా ఎటువంటి లైసెన్స్ లేకుండా తమిళనాడు నుండి టపాసులు తీసుకువచ్చి, ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా నివాస సముదాయాల మధ్యన ఉంచి ఎటువంటి ప్రమాద నివారణ చర్యలు తీసుకోకుండా టపాసులు తీసుకొనివచ్చి. అక్రమంగా టపాసులు అమ్ముతున్నారు అని విశ్వసీయ సమాచారం మేరకు తిరుచానూరు పోలీసులు,డి.ఎస్పి బేతపూడు ప్రసాదరావు ఆదేశాలమేరకు రైడ్ చేసి అతని వద్ద సుమారు 5,00,039/- రూపాయల విలువ గల టపాసులను స్వాధీనామ్. తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నాము అని మీడియా వారికి తెలిపారు.

## ఎమ్మార్వోను చితకబాదిన మహిళ

శ్రీకాకుళం కొత్తూరు మండల ఎమ్మార్వో ఒక మహిళ పట్ల అసభ్య ప్రవర్తనతో మండిపడ్డ మహిళ సదరు అధికారిని కొట్టింది. పొజిషన్ సర్టిఫికెట్ కోసం ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లిన ఒక మహిళ పట్ల ఎమ్మార్వో బాలకృష్ణ అసభ్యకరంగా ప్రవర్తించాడు.పొజిషన్ సర్టిఫికెట్ కోసం నాలుగు రోజులుగా ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలో, సర్టిఫికెట్ ఇప్పించడానికి ఎమ్మార్వో డ్రైవర్ ఆమెను 30 వేలు లంచం అడిగాడు. అయితే, అంత డబ్బు ఇవ్వలేనని ఆ మహిళ చెప్పడంతో ఎమ్మార్వో బాలకృష్ణ ఆమెకు ఫోన్ చేసి, "నాకు డబ్బులు వద్దు గానీ, వాట్సప్ కాల్ చేసి మాట్లాడుతాను" అని చెప్పినట్లు తెలుస్తోంది. ఆమె వాట్సప్ కాల్ చేయగా డబ్బులు వద్దని, అందుకు బదులుగా తన రూమ్కి రావాలన్న ఎమ్మార్వో అనడంతో ఆ మహిళ వెంటనే ఎమ్మార్వో రూమ్ లోకి పోయి చొక్కా పట్టుకుని కొట్టినట్టు సమాచారం.

## కన్నకొడుకు ఎదుటే భర్తను చంపిన భార్య

రంగారెడ్డి కేశంపేట మండల కేంద్రంలో దారుణ ఘటన జరిగింది. భార్య మాధవి తన భర్త కుమార్ (35)ను కొడుకు ఎదుటే సిమెంట్ ఇటుకతో తలపై కొట్టి చంపింది. నిత్యం తాగి వేధిస్తుండటంతోనే సహనం కోల్పోయి ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. శనివారం రాత్రి మద్యం మత్తులో గొడవ పడిన కుమార్ నిద్రించిన తర్వాత ఈ ఘటన జరిగింది. మృతదేహాన్ని కొత్తగా నిర్మిస్తున్న సంపులో పడేసి ఇంటికి వచ్చిన మాధవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కుమార్ సోదరుడు ఫిర్యాదుతో కేసు నమోదైంది.

## సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి



కమాన్ పూర్ సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని షీ టీమ్స్ సభ్యురాలు మౌనిక అన్నారు. సోమవారంరామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో సుల్తానాబాద్ లోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ మౌనిక మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్,ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని, సోషల్ మీడియా ప్రభావం వలన జరిగే ఇన్సిడెన్స్ గురించి తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు స్నేహలత, సురేష్ మరియ భరోసా కో ఆర్డినేటర్ అశ్రీత, సపోర్టర్ సింధు మరియు హెడ్ మాస్టర్ దివాకర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాండవులగుట్టను సందర్శించిన హెరిటేజ్ వాలంటర్లు.




జయశంకర్ భూపాలపల్లి.అక్టోబర్ 13 జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుహలను సందర్శించిన వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ క్యాంప్ 20 25 వచ్చిన విద్యార్థిని విద్యార్థులు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప దేవాలయం దగ్గర పది రోజులు హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ 2025ను కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు మరియు శ్రీధర్ రావు నిర్వహిస్తున్నారు పర్యాటకశాఖ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిర్వహిస్తున్న ఈ క్యాంపు లో శిక్షణలో భాగంగా 5వ రోజు పాండవుల గుహలను సందర్శించారు వీరికి ఉమ్మడి వరంగల్ జిల్లా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ పాండవుల గుహల చరిత్రను వాటి ప్రాముఖ్యతను వివరించారు మరియు క్యాంప్ కోఆర్డినేటర్ గా శ్రీధర్ రావు వ్యవహరిస్తున్నారు పాండవుల గుహల ను స్థానికుడు రావుల తిరుపతి తో పాండవుల గుహల లోని అన్ని ప్రదేశాలను తిలకించారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు, శ్రీధర్ రావు, శ్రీనివాస్, డాక్టర్ కృష్ణ సూర్య కిరణ్ మరియు అటవీ శాఖ సిబ్బంది శ్రీక రావుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని మోదీ జిల్లా పర్యటన విజయవంతం కావాలని ఎమ్మిగనూరులో హోమం చేపట్టిన బిజెపి నాయకులు










ఎమ్మిగనూరు అక్టోబర్ 13 సో ఈనెల 16వ తేదీ ఉమ్మడి కర్నూలు జిల్లా కు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సూపర్ జీఎస్టి ,సూపర్ సేవింగ్స్ పర్యటన సందర్భంగా ఎమ్మిగనూరులో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి , నవగ్రహ హోమం మరియు రుద్ర హోమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ హోమం ప్రధాని మోదీ గారి మన జిల్లా పర్యటన విజయవంతం కావాలని దేశంలో జీఎస్టీ తగ్గిన తర్వాత మొట్టమొదటి సభ కారణంగా ఎటువంటి ఆటంకాలు ఎదురవకుండా ఉండాలని వారు చేస్తున్నట్టు చెప్పారు ఈ కార్యక్రమంలో దేశాయ్ నెట్వర్క్ అధినేత మరియు బిజెపి నాయకులు గురురాజ దేశాయ్, జిల్లా కార్యదర్శి 21వ వార్డ్ కౌన్సిలర్, ఎఉం దయాసాగర్ బిజెపి సీనియర్ నాయకులు లలిత్ జైన్ మరియు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పర రామ్ చరణ్, బిజెపి సీనియర్ నాయకులు రామన్న గౌడ్, మరియు ముఖ్యమైన కార్యకర్తలు.. శిల్పి భాస్కర్, గాజుల సురేంద్ర, కాసుల రాము, లోకేష్, నరసప్ప, రంగస్వామి, ఃఔ ఈరన్న నందవరం మండల నాయకులు శివ, దండు వీరేష్, వడ్డె బజారి, మల్లికార్జున ఆచారి, రవి మరియు కార్యకర్తల పాల్గొన్నారు.

## ప్రజావాణి 38 దరఖాస్తులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు,సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 38 ఫిర్యాదులు అందాయి,జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు,ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు,అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి సారించాలని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికై గ్రీవెన్స్ డే, ప్రజావాణి కార్యక్రమం.. ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ. ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి కృషి చేయండి..! యస్.హెచ్.ఓ లకు ఫోన్ ద్వారా సూచనలు.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సోమవారం నాడు గ్రీవెన్స్ డే,ప్రజావాణి కార్యక్రమంలో భాగం ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, పిర్యాది సమస్యలను ఓపికగా విని,సమస్య జాప్యానికి గల కారణాల గురించి సంబంధిత ఎస్.హెచ్.ఓ లకు ఫోన్ ద్వారా మాట్లాడి.. వివరాలను తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, ప్రతి కేసును పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేసినప్పుడే ప్రజలకు పోలీసులపై నమ్మకం కలుగుతుందన్నారు.

జిల్లా ప్రజలు తమ సమస్యలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో పరిష్కారం దొరకని సందర్భంలో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, స్వచ్ఛందంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా వచ్చిన ఫిర్యాదులు ఆన్లైన్ లో పొందుపరుస్తూ, కేసు యొక్క స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది అన్నారు,ప్రజల సమస్యలకు సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం “ప్రజావాణి” కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు ప్రారంభించండి

జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

టెండర్ ప్రక్రియలను వేగవంతం చేయండి

ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో కలెక్టర్ సమీక్ష.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలని, జిల్లాలో రోడ్డు రవాణా సౌకర్యాలు లేని గిరిజన తండాలకు వెంటనే రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రధాన రోడ్లతో ఆ గిరిజన తండాలు అనుసంధానమయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ,ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు,సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ం జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, మట్టి రోడ్లను త్వరితగతిన మరమ్మతు చేసి, రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు కలుగ కుండా పునరుద్ధరించాలని కలెక్టర్ సూచించారు. ఎస్టీ%-%ఎస్‌డిఎఫ్ నిధులు సమర్థవంతంగా వినియోగించి, రహదారి కనెక్టివిటీ కల్పించాలని అన్నారు . గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పంచాయతీరాజ్ విభాగం నుండి మంజూరైన రహదారుల పనులకు టెండర్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పాడైపోయిన రోడ్లు ,కల్వర్ట్ లకు ఉపాధి హామీ పథకం కింద ప్రతిపాదనలు తీసుకుని తక్షణమే పనులు ప్రారంభించాలని సూచించారు.గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను కూడా సమీక్షించారు.గిరిజన తండాలకు రహదారి కనెక్టివిటీ, అన్ని ప్రధాన తండాలలో రహదారులు అందుబాటులోకి వచ్చేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న రోడ్ పనులపై వివరాలను అధికారులు సమర్పించారు.ఈ సమీక్షలో పంచాయతీరాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి డివిజనల్ ఇంజనీర్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగాధిపతులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి ఖమ్మం డాక్టర్ న్యూరో సర్జన్ కె. మారుతి గౌడ్ బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఆధ్వర్యంలో చేరిక పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు



**ఖమ్మం అక్టోబర్ 13 (ప్రజాబలం బ్యూరో)** భారతీయ జనతా పార్టీ (బిజెపి) తెలంగాణ రాష్ట్రంలో తన బలాన్ని మరింత పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ డాక్టర్, న్యూరో సర్జన్ అయిన డాక్టర్ కె. మారుతి గౌడ్ సోమవారం అధికారికంగా బిజెపి పార్టీలో చేరారు. హైదరాబాద్ నాంపల్లిలోని రాష్ట్ర బిజెపి కార్యాలయం నందు జరిగిన ఈ ముఖ్య కార్యక్రమంలో, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు మారుతి గౌడ్‌కు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితోపాటు మరో 50 మందిని కూడా పార్టీలోకి ఆహ్వానించి బిజెపి కండువా కప్పారు. ఖమ్మం నుంచి వచ్చిన డాక్టర్ మారుతి గౌడ్ చేరిక పార్టీకి, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో, మరింత బలాన్ని చేకూరుస్తుందని రాష్ట్ర అధ్యక్షులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వైద్యరంగంలో ఆయనకున్న అనుభవం, ప్రజాసంబంధాలు పార్టీ బలోపేతానికి దోహదపడతాయన్నారు. అనంతరం మారుతి గౌడ్ మాట్లాడుతూ, బిజెపి సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం నచ్చడం వల్లే తాను పార్టీలో చేరినట్లు తెలిపారు. తన వృత్తిపరమైన



అనుభవంతోపాటు, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాలను వేదికగా చేసుకుంటానని, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి వాసుదేవరావు, సన్నీ ఉదయ్ ప్రతాప్, నంబూరి రామలింగేశ్వరరావు, మండదపు సుబ్బారావు,ఆకుల నాగేశ్వరావు, బోయినపల్లి సురేష్,కొండా గోపి, రుద్రగాని మాధవ్,గోపి తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ ఎం.హరిత ప్రజావాణికి 81 దరఖాస్తులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్- 13 (ప్రజా బలం ప్రతినిధి)**ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి కలెక్టర్ ఎం.హరిత దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 81 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 48, పంచాయితీ రాజ్ శాఖకు 11, ఎస్పీ కార్యాలయానికి 5, ఉపాధి కల్పనాశాఖకు 4, సిరిసిల్ల మున్సిపాలిటీ, విద్యా శాఖకు 3 చొప్పున, పౌరసరఫరాలు, మత్స్య, వైద్యారోగ్య, రవాణా, సంక్షేమ, వేములవాడ మున్సిపాలిటీ, జిల్లా పరిషత్ కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు ఎంపిక

## మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షులు.

ఏఐసీసీ నాయకత్వం డిసిసి అభ్యర్థులు ఎంపిక లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది

మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు ఎంపికలో సమర్థవంతమైన నాయకత్వానికి పట్టం కట్టబోతున్నారు

ఇక ముందు డిసిసి అధ్యక్షులు ప్రత్యేక భూమిక వహించబోతున్నారు. సీఈసీ సమావేశానికి వీరిని ప్రత్యేక ఆహ్వానితులుగా పిలుస్తారు

అన్ని జిల్లాల్లో డిసిసి అభ్యర్థులు ఎంపిక ప్రక్రియ సజావుగా సాగుతుంది

డిసిసి అభ్యర్థుల ఎంపిక కోసం నిన్నటి నుంచి( ఆదివారం )ఏఐసిసి అబ్జర్వర్స్ జిల్లాల్లో పర్యటిస్తున్నారు

ఏఐసీసీ అబ్జర్వర్స్ లో మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామి, కేంద్ర మాజీ మంత్రి సిపి జోషి, సిడబ్ల్యుసి సభ్యులు, పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు వంటి సీనియర్ నేతలు ఉన్నారు డిసిసి ఆశిస్తున్న జిల్లాల సీనియర్ నేతలు ఏఐసీసీ అబ్జర్వర్స్ని కలిసి అప్లికేషన్స్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను

సమర్ధవంతమైన నాయకులు డిసిసి అభ్యర్థులుగా ఎంపికయ్యే అవకాశం ఉంది

రేపు జరగబోయే అసెంబ్లీ,పార్లమెంట్ అభ్యర్థుల ఎంపికలో వీరు ప్రధాన భూమిక పోషించే అవకాశం ఉంది



# అభివృద్ధి పేరుతో రాజన్నను దూరం చేస్తారా..?
# కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తారా..?

**ఆలయ అభివృద్ధికి బిజెపి వ్యతిరేకం కానే కాదు.**
**రాజన్న అభిషేక ప్రియుడు కాబట్టి ప్రత్యేక సమయం కేటాయించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించాలి.**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున వేములవాడ పట్టణం బిజెపి శాఖ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరు పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోట్లాదిమంది భక్తుల ఇలవేల్పు, కష్టాలను, బాధలను , కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మన రాజన్న దైవం. మొక్కులకు పర్వశించే పార్వతి పరమేశ్వరులు కొలువైన పుణ్యక్షేత్రం. దూర భారాన్ని సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రం సహా యావద్దేశం నుండి నిత్యం 50 వేల మంది పైచిలుకు భక్తులు దర్శించుకునే పుణ్యధామం వేములవాడ, కేంద్ర ప్రభుత్వం గుర్తించిన పర్యాటక ప్రదేశాలలో ఎక్కువ మంది భక్తులు సందర్శించే దివ్య ధామం మన వేములవాడ పట్టణమని, ప్రత్యేక పర్యాటక కేంద్రంగా గుర్తింపును కైవసం చేసుకున్న ప్రాంతం మన రాజన్న క్షేత్రం. ఇంతటి మహిమాన్విత క్షేత్రాన్ని అభివృద్ధి పనుల పేరుతో భక్తులకు దూరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం అంటే తమ బాధలు దేవదేవుడికి చెప్పుకునే అవకాశాన్ని దూరం చేయడం కాదా అని వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రాజన్నను దర్శించుకుందామని వస్తే భీమన్న వద్దకు వెళ్లాలని చెప్పడం కోట్లాది మంది హిందువుల భక్తుల మనోభావాలను దెబ్బతీయడం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యల వల్ల రాజన్నను మాకు దూరం చేశారని ఆవేదనతో భక్తులంతా రగిలిపోతున్నారు అన్నారు. దర్శన భాగ్యం లేకుంటే చేస్తే ఆలయ శక్తి తగ్గుతుందని ఆందోళనతో తల్లడిల్లుతున్నారు.

భారతీయ జనతా పార్టీ రాజన్న ఆలయ అభివృద్ధికి వ్యతిరేకం కానే కాదు అని,భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకొని రాజన్న దర్శన భాగ్యం కల్పిస్తూనే అభివృద్ధి పనులు చేపట్టాలనేదే బిజెపి పార్టీ డిమాండ్ అని అన్నారు. అవసరమైతే రాజన్న క్షేత్రంలోనే ఆగమశాస్త్రం ప్రకారం శాస్త్రోక్తంగా బాలాలయాన్ని ప్రాణ ప్రతిష్ట చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించాలన్నారు. అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే దుష్ప్రచారం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీయాలని చూస్తే బిజెపి పార్టీ ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. హిందూ దేవాలయాల పునర్నిర్మాణ చరిత్రను పరిశీలిస్తే దేశంలో ఎన్నో ప్రసిద్ధ ఆలయాలను అద్భుతంగా పునర్నిర్మించారని, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ ఆలయాన్ని కూడా అభివృద్ధి పేరుతో భక్తులకు దూరం చేసిన దాఖలాలు లేవు అన్నారు.

వారణాసి లోని అత్యంత పురాతన కాశీ విశ్వనాధ ఆలయాన్ని అక్కడ ప్రభుత్వం 2019 సంవత్సరంలో పునర్నిర్మాణ పనులు ప్రారంభించి రెండేళ్లలో పూర్తి చేసిందని, వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అత్యద్భుతంగా ఆలయ రూపురేఖలను మార్చిందని, ఒకవైపు దర్శన భాగ్యం ఇస్తూనే ఇంకొక వైపు అభివృద్ధి పనులను పూర్తి చేసిందని ఆలయాలకున్న ప్రాధాన్యతను తగ్గించకుండానే ఆధునికీకరణ అనే దైవ కార్యక్రమాన్ని పూర్తి చేశారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

2013 వ సంవత్సరంలో వర్షాలు,వరదల వాళ్ళ సంభవించిన విపత్తు అనంతరం ఉత్తరాఖండ్ లోని ప్రసిద్ధమైన కేదార్నాథ్ ఆలయాన్ని వందల కోట్లు వెచ్చించి పునరుద్ధరణ పనులు చేశారని, యాత్ర సీజన్ నాటికి యధావిధిగా భక్తులకు దర్శనం, సేవలు కల్పించారని పేర్కొన్నారు.

అయోధ్య రామ మందిర నిర్మాణ సమయంలోను ఒకవైపు భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తూనే మరోవైపు ఆధ్యాత్మికంగా శ్రీరామ జన్మభూమి మందిరాన్ని నిర్మించిన చరిత్ర మన కళ్ళముందే కనిపిస్తుంది అన్నారు.

శబరిమల యాత్ర సీజన్ లో కోట్లాదిమంది భక్తులు అయ్యప్ప మాలధారణతో అయ్యప్పను దర్శించుకుంటారని, అక్కడ కూడా 2019వ సంవత్సరంలో పునర్నిర్మాణ పనులు చేపట్టారని, కానీ యాత్ర సీజన్లో ఎన్నడు భక్తుల దర్శనానికి ఆటంకం కలిగించలేదన్నారు.

మధురైలోని మీనాక్షి అమ్మవారి ఆలయంతో పాటు కాణిపాకం ఆలయ పునర్నిర్మాణ పనుల సమయంలోనూ భక్తులకు దర్శనం కల్పించకుండా నిషేధించలేదన్నారు. స్వాతంత్ర సమయంలో అనేకసార్లు ధ్వంసమైన సోమనాథ్ ఆలయాన్ని సైతం అనేకసార్లు అభివృద్ధి చేసిన ఎన్నడు ఆలయాన్ని మూసి వేయలేదని పేర్కొన్నారు

అంతెందుకు తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం మన కండ్లు ముందున్న ప్రత్యక్ష సాక్ష్యం. 2016వ సంవత్సరం నుండి 2022 సంవత్సరం వరకు అంటే ఆరు సంవత్సరాలకు పైగా పునర్నిర్మాణ పనులు చేపట్టిన ఎన్నడూ యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోకుండా భక్తులకు దూరం చేయలేదు అని పేర్కొన్నారు. గర్భాలయ అభివృద్ధి పనులు జరిగేటప్పుడు కూడా యాదాద్రి కొండపైన బాలాలయాన్ని శాస్త్రోకంగా ప్రాణ ప్రతిష్ట చేసి భక్తుల దర్శనానికి ఇబ్బందులు లేకుండా చేశారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఎక్కడ లేని వివక్ష వేములాడలోనే ఎందుకు, ఎక్కడలేని విధంగా ఒక్క వేములవాడలోనే ఇలా ఎందుకు చేస్తున్నారు, భక్తులకు వేములవాడ రాజన్న ఆలయ దర్శన భాగ్యం లేకుండా ఎందుకు నిషేధం విధిస్తున్నారు, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో కోట్లాదిమంది హిందూ భక్తులు తల్లడిపోతున్నారని సోయి లేకుండా అధికారం ఉందని అడ్డగోలు నిర్ణయం తీసుకోవడం ఎంతవరకు సమంజసం, హిందువుల మనోభావాలు అంటే ప్రభుత్వానికి అంత లెక్కలేని తనం ఎందుకు, అంతా మీ ఇష్టమేనా, కుట్రపూరితమైన నిర్ణయంతో ఇక్కడి పుణ్యక్షేత్రం ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారని, మూలవిరాట్ను దర్శించుకునే అవకాశం లేకుండా భక్తులను నిషేధించడం హైందవ సమాజం విశ్వాసాలను దూరం చేయడం కాదా అని ప్రశ్నించారు.

ప్రగాఢమైన విశ్వాసంతో వచ్చే భక్తుల మనోభావాలను దెబ్బతీయడం కాదని, దీపావళి పండుగ తర్వాత సమ్మక్క బిసారక్క జాతరకు వెళ్లాలనుకునే ప్రతి ఒక్కరు తెలంగాణ , ఇతర రాష్ట్రాల నుండి సైతం వేములవాడ రాజన్న



దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని అమ్మవార్ల బాట పడతారని, ఇలాంటి సాంప్రదాయం, సంస్కృతి, ఆనవాయితులకు తిలోదకాలు ఇచ్చే దుశ్చర్య కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో రాజన్నను దర్శించుకునే భాగ్యం భక్తులకు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును హిందూ సమాజమంతా ముక్తకంఠంతో ఖండిస్తుందని, హిందూ సంస్కృతి, సాంప్రదాయాలు భక్తుల మనోభావాలను గౌరవించలేని వాళ్ళు పాలకులుగా కొనసాగడం హిందూ సమాజం మనుగడకే పెను ప్రమాదమని, రాజన్న ఆలయ అభివృద్ధికి బిజెపి వ్యతిరేకం కానే కాదు అని, అన్ని ఆలయాలు అభివృద్ధి సమయంలో ఏ విధానాలను, సాంప్రదాయాలను అనుసరించారో వాటిని ఇక్కడ కూడా అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ అభిమాతమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఒకవైపు అభివృద్ధి పనులు చేస్తూనే శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శన భాగ్యాన్ని కల్పించి భక్తుల మనోభావాలను గౌరవించాలని, లేనిపక్షంలో స్థల విశిష్టత, పురాణ ఇతిహాస చరిత్రను దృష్టిలో పెట్టుకొని కోట్లాదిమంది భక్తుల మనోభావాలకు అనుగుణంగా బిజెపి ఉద్యమిస్తుందని జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, హిందూ సమాజమంతా ఒక్కతాటిపైకి వచ్చి బిజెపి పోరాటాలకు మనస్ఫూర్తిగా మద్దతు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు ప్రభుత్వ చర్యను మీడియా, సోషల్ మీడియా ద్వారా ఖండించడంతోపాటు నిరసన కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొనాలని బిజెపి పక్షాన పిలుపునిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో రాజన్న ఆలయ ఈవోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్, పొన్నాల తిరుపతిరెడ్డి, బల్కం లక్ష్మి, రేగుల రాజిరెడ్డి, కర్నే హరీష్, రజిత, జూకంటి అఖిల్, రేగుల సంతోష్ బాబు, వంతడుపుల సుధాకర్, రేణు కింది అశోక్, బిల్లా కృష్ణ హరి, రేకుల శ్రీకాంత్, నామాల శేఖర్, మామిళ్ళ లక్ష్మీరాజం, అన్నం నరసయ్య, గుడిసె మనోజ్, తడక రాజు, కోలదన్ను తదితరులు పాల్గొన్నారు.






# సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం ఆవశ్యకం

**జిల్లా కలెక్టర్.పి .ప్రావీణ్య ,**
**కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టం వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు.**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార,సహాయ ప్రజా సమాచార అధికారులతో సమాచార హక్కు చట్టం - 2005పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు,ప్రతి సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం ఆవశ్యకమని,సమాచార హక్కు చట్టం నిర్వహణలో పారదర్శకత ప్రామాణికమని,అభ్యర్థులు దరఖాస్తు ద్వారా కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అధికారులు వ్యవహరించాలని తెలిపారు,ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారుల వివరాలతో బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని అన్నారు,ఈ చట్టం అమలు ద్వారా పని సామర్థ్యం పెరుగుతుందని,దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా అందించాలని తెలిపారు,ఈ చట్టంలో పొందుపర్చిన మినహాయింపులు తప్ప మిగతా అన్ని విషయాల్లో ప్రజలు కోరిన సమాచారాన్ని చట్టం ప్రకారం అందించాలి. సమాచార హక్కు చట్టం 2005 ద్వారా సామాన్య ప్రజలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారం తెలుసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. ఈ చట్టం కింద వచ్చినా ఈ చట్టం కింద వచ్చిన దరఖాస్తులను నిర్మిత గడువు లోగా సమాచారం అర్జీదారులకు అందించాలన్నారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు,చంద్రశేఖర్ ,మాధురి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారు .మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ పిసిసి చీఫ్

వీలైనంత త్వరలో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తాం
మల్లికార్జున ఖర్గే తో సమావేశం జరిగింది
ఆయన ఆరోగ్య బాగోగులపై మాట్లాడాము
రాష్ట్రంలోని ఇటీవల పరిణామాలపై ఖర్గేకు వివరించాను
బీసీల రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగిన వ్యవహారాన్ని ఖర్గే దృష్టికి తీసుకెళ్లాను
సుప్రీం కోర్ట్ లో అప్పీల్ చేయాలనుకుంటున్న అంశాన్ని కూడా మల్లికార్జున ఖర్గే కు వివరించాను
సుప్రీంకోర్టులో వీలైనంత త్వరలో బీసీ రిజర్వేషన్ల విషయంలో పిటిషన్ ఫైల్ చేస్తాము
ఇప్పటికే ఈ విషయంలో సీఎం తో పాటు ఇతర ముఖ్య నేతల జూమ్ సమావేశం జరిగింది
ప్రభుత్వం వేసే పిటిషన్ కు.. కాంగ్రెస్ పార్టీలోని నాయకులు కూడా ఇన్పీల్డ్ అవుతారు
కాంగ్రెస్ నాయకుల మధ్య ఎటువంటి భేదాభిప్రాయాలు లేవు
చిన్న కమ్యూనికేషన్ సమస్య, మాదంతా ఒక కుటుంబం కూర్చుని పరిష్కరించుకుంటాం

# సొమాస్‌ఫిట్ ఓపెన్ తాయ్‌క్వాండో ఛాంపియన్‌షిప్-2025 ఘనంగా నిర్వహణ











మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సుందర్ గార్డెన్స్‌లో ఆదివారం రోజున మహ్యాన్నం సొమాస్‌ఫిట్ అకాడమీ ఆధ్వర్యంలో మూడవ ఓపెన్ తాయ్‌క్వాండో ఛాంపియన్‌షిప్ - 2025 ను మొదలు పెట్టడం జరిగినదని సొమాస్‌ఫిట్ వ్యవస్థాపకులు విజయ్‌కుమార్ సోమ తెలియ పరుస్తూ ఈ ఛాంపియన్‌షిప్‌లో మొత్తం 370 మంది క్రీడాకారులు పాల్గొని తమ తమ ప్రతిభలను సాయంత్రం వరకు చాటుకున్నారనీ తాయ్‌క్వాండో ద్వారా యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి ఇది మంచి వేదిక అని తెలిపారు. అలాగే తాయ్ క్వాండో కేవలం క్రీడ మాత్రమే కాకుండా సెల్ఫ్ డిఫెన్స్ (ఆత్మరక్షణ) మరియు ఫిట్‌నెస్ కోసం అత్యుత్తమ మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి హాజరై తాయ్ క్వాండో పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. అలాగే ఆటల పోటీలకు ప్రత్యేక అతిథులుగా సురేష్ దరెళ్ళి, మలిక్, మొయిన్, హనుమంతు తదితరులు హాజరయ్యారనీ, సొమాస్‌ఫిట్ కార్యక్రమాన్ని రాత్రి వరకు దిగ్విజయంగా నిర్వహించ బడిన తత్పర్యంతం విజేతలకు మెడల్స్ ప్రదానం చేయడం జరిగింది. ఛాంపియన్‌షిప్ కోచ్‌లుగా రాజు, విశాల్, జై రామ్ మరియు ఇతరులు సక్రియంగా పాల్గొని, క్రీడాకారులకు మార్గదర్శకత్వం వహించారు. సొమాస్‌ఫిట్ అకాడమీ తరఫున ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి, పాల్గొన్న అతిథులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## చట్ట రీత్యా డాక్టరులు లేదా నర్సుల పర్యవేక్షణలో పోలియో చుక్కలు వేయాలి.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 13 అక్టోబరు 2025**భారతదేశ ప్రభుత్వము తలపెట్టిన పోలియో చుక్కల పంపిణీనీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యములో డాక్టరులు లేదా నర్సుల పర్యవేక్షణలో మాత్రమే సజీవ వైరస్‌ను కలిగి ఉన్న పోలియో చుక్కలు వేయాలని తద్వారా పిల్లలకు శాశ్వత పక్షవాతం నుండి రక్షించడానికి చాలా ప్రభావ వంతంగా పనిచేసే సురక్షితమైన వ్యాక్సిన్ అనారోగ్యంతో ఉన్న పిల్లలకు కూడా చుక్కల రూపంలో ఉన్న ఓరల్ పోలియో వ్యాక్సిన్ ను నోటి ద్వారా ఇవ్వ వచ్చని తెలియ పరుస్తూ అందుకు విరుద్ధంగా చాలా చోట్ల పరి పక్వత లేని రాజకీయ నాయకులు అట్టి పోలియో చుక్కలను పిల్లలకు వేయడం చట్ట రీత్యా నేరము అని తెలిసినను సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం విచిత్రంగా ఉన్నదని, పర్యవసానంగా జరుగరానీ ప్రమాదం ఏదైనా పిల్లలకు జరిగితే అందుకు ఎవరు బాధ్యతగా ఉంటారని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు దుయ్య బడుతూ ఇక ముందైన రాబోయే సమయంలో ఈ విషయమై కట్టు దిట్ట చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులకు హితవు చెప్పినాడు, లేని యెడల చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి కావలసిన చర్యల విషయమై సంబంధిత పై అధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరిక చేయడం జరిగినది.

## స్వయం సేవక సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఆందోల్ -జోగిపేట పట్టణంలో ఆదివారం సాయంత్రం, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా, జోగిపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించారు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, స్థాపించి 100,సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, సంచాలంన్ పాదయాత్ర నిర్వహించారు, జోగిపేటలోని ప్రధాన వీధుల గుండా, ఈ సంచాలన్ పాదయాత్ర కొనసాగింది, ఈ కార్యక్రమంలో (ఆర్ఎస్ఎస్) ప్రముఖులు తీర్థాల సుబ్రహ్మణ్యం,ఖండసంఘ చాలాక్ ముఖ్య వక్త, మేకల శ్రీకాంత్, జిల్లాసహాబౌద్ధిక్, తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ముఖ్య వక్త, మేకల శ్రీకాంత్, మాట్లాడుతూ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, ముఖ్య ఉద్దేశం భారతీయులందరూ ఐక్యంగా ఉండాలని, సంఘ కార్యకర్తలు ఎందరో, దేశం కోసం ప్రాణాలుఇచ్చారని స్వాతంత్ర ఉద్యమంలో, డాక్టర్ జి పి,తో ఎంతోమంది, స్వయం సేవకులు, స్వచ్ఛందంగా పాల్గొన్నారన్నారు 1964,లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు, కాశ్మీర్ లోయలోకి, భద్రతా దళాలకు అవసరమైన మందు గుండు సామాగ్రిని, స్వయం సేవకులే చేర్చారని, ఈ సందర్భంగా 23, మంది స్వయం సేవకులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు, ఆ తరువాత 1965, లో ఎర్రకోట వద్ద జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, పాల్గొన్నారు, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానించింది, దేశంలోనే ఇలాంటి విపత్కర పరిస్థితులు వచ్చిన, మొదటగా స్పందించేది, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం, అని అన్నారు, దివీసీమ, ఉప్పెనగని, దేశంలో, పలుచోట్ల జరిగిన భూకంపాల, సందర్భంలో గాని, స్వయం సేవకులు సేవకై, ఎప్పుడూ ముందుంటారని ఆయన తెలియజేశారు.ఖ

## బి ఆర్ ఎస్ నాయకుల పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 13**బిజెపి నాయకులు దెబ్బట రాజు ఆధ్వర్యంలో ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ లో బిఆర్ఎస్ నాయకుల పై ఫిర్యాదు చేశారు. గత మూడు రోజుల గా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పైన బిఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా అనుచిత వాక్యాలు చేస్తూ ఎంపీ ఈటల రాజేందర్ పై కొందరు టిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పరువు కు నష్టం కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారని వారు గుర్తు చేశారు. బిఆర్ఎస్ నాయకులు ఈటల రాజేందర్ యొక్క అండదండలతో ఆర్థికంగా పైకి వచ్చిన విషయం మర్చిపోయారని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా నాయకులు బోయిని నారాయణ, రేణిగుంట్ల కుమార్, సతీష్ యాదవ్, ఉప్పు దుర్గయ్య, వినవేని అనిల్, రేణిగుంట్ల లచ్చయ్య, కొత్త శ్రీనివాస్, రామంచ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పసిడి మెరుపుల బంగారం ధరలు పెరిగిన విధానం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 13 ( ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా :** బంగారం ధరల పెరుగుదలకు, సామాన్యులు గగ్గోలు పెడుతున్నారు, రకరకాల ఆచారాలు సాంప్రదాయాలు,, మత విశ్వాసాలు, బంగారానికి నిరంతరం డిమాండ్ కనిపిస్తూనే ఉన్నాయి, తధానుగుణంగానే ధరలు పెరుగుతున్నాయి, 1965, లో భారతదేశంలో 10 గ్రాముల 24,క్యారెట్ల బంగారం, ధర కేవలం%తీ% రూ, 63,, గా ఉండేది, కేవలం 63 రూపాయలకే అమ్ముడైన 10, గ్రాముల, 24,క్యారెట్ల బంగారం, ధర నేడు,1,24,000, రూ,దీనిని బట్టి గత ఆరు దశాబ్దాల కాలంలో బంగారం ధరలు ఏ విధంగా దూసుకెళ్లాయో ఊహించుకోవచ్చు, 1979,లో మధ్యప్రాచ్యంలో, ఘర్షణలు ఒక్కసారిగా పెరిగాయి, ఇరాన్ విప్లవం తర్వాత మధ్యప్రాచ్య%శీ%లో, ఏర్పడిన అస్థిరత, బంగారం ధరను పెంచింది, ఆ సమయంలో భారతదేశంలో, 24,క్యారెట్ల బంగారం 10, గ్రాముల ధర,రూ 937,కే అమ్ముడైంది, ఆ తర్వాత 1987లో, ప్రపంచ స్టాక్ మార్కెట్, భారీ క్షీణతను చవిచూసింది, దీంతో బంగారం ధర గరిష్ట స్థాయికి చేరుకొని రూ, 2570,కి పెరిగింది, ఇక 2008,లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మళ్లీ కుప్పకూలింది, దీంతో బంగారంధర,రూ,12.500,కు,గరిష్ట స్థాయికి చేరుకుంది, ఇక 2012లో యూరోపియన్ బాండ్ రుణ సమస్య ప్రారంభమైంది, ఆ సమయంలో భారత దేశంలో, 10,గ్రాముల 24, క్యారెట్ల బంగారం ధర,రూ, 31,000,,కు గరిష్ట స్థాయికి చేరుకుంది, ఇక 2019లో, మధ్యప్రాచ్యంలో, యుద్ధం గరిష్ట సాయికి చేరుకుంది,ఆ సమయంలో, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న, ఆర్థిక,ఆస్తిరథ, యుద్ధ ఉద్రిక్తలు, బంగారం ధరను, 10,గ్రాములకు,35,220, రూపాయలకు పెంచాయి, 2020లో, కరోనా మహమ్మారి, సమయంలో పరిస్థితులు శ్రమలు స్తంభించిపోయాయి, దీని?? కారణంగా భారతదేశంలో బంగారం ధర, రూ 48,651,కి పెరిగింది, ప్రస్తుతం బంగారం, ఆల్ ఆల్ టైం గరిష్ట స్థాయిలో ఉంది, కాగా భూమి నుండి ఇప్పటివరకు,1,87,200, టన్నుల బంగారాన్ని వెలికి తీసినట్టు, ప్రపంచ బంగారు మండలి చెబుతోంది, ప్రతి దేశం తమ బంగారు నిలువలను పెంచుకోవడాన్ని, తమ హోదాగా భావిస్తుంది, ప్రపంచ ఆర్థిక అస్థిరత కాలంలో, బంగారం సురక్షితమైన ఆస్తి అనే మనస్తత్వమే, సాధారణ కుటుంబాల, నుండి, పెద్ద దేశాల,కేంద్ర బ్యాంకుల వరకు, అందరూ బంగారాన్ని కొనుగోలు చేయడానికి, కారణం......

## దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి వైద్యం ఉత్తమం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 :** దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి వైద్యం మెరుగైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హోమియోపతి వైద్య శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా డాక్టర్ అనిత,వైద్య శిబిరం ఇంచార్జ్ డా. స్పందనలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భారతీయ వైద్య విధానం ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రణలో హోమియోపతి మెరుగైన వైద్య విధానం అని తెలిపారు. ఆయుర్వేదం, యునాని,అల్లోపతి లాంటి అనేక ప్రత్యామ్నాయ వైద్య విధానాల ద్వారా వ్యాధులను నియంత్రించవచ్చని,మధుమేహం, రక్తపోటు,ఇతర దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి మెరుగైన ఫలితాలను ఇస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా జాతీయ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. హోమియోపతి వైద్యం తక్కువ ఖర్చుతో కూడుకుందని, మందుల వినియోగం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు. మీడియా ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పించి శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ ఎలక్ట్రికల్ విద్యార్థుల పాలేరు హైడెల్ పవర్ ప్లాంట్ సందర్శన




**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజాబలం)** స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాలేరు మినీ హైడెల్ పవర్ ప్లాంట్ మరియు దాని పక్కనే ఉన్న సబ్‌స్టేషన్‌ను సందర్శించారు ఈ పర్యటన ద్వారా ఇంజనీరింగ్ కాన్సెప్ట్స్‌కు ప్రాక్టికల్ కనెక్షన్ ఏర్పడుతుంది తద్వారా అకడమిక్ జ్ఞానం మరియు విద్యుత్ ఉత్పత్తి మరియు పంపిణీ వ్యవస్థలపై ప్రాక్టికల్ అవగాహన పొందారు పాలేరు జలాశయం ఆధారంగా పనిచేసే ఈ హైడెల్ పవర్ ప్లాంట్ సామర్థ్యం 2 మెగావాట్లు (2%వీఔ%). ఈ ప్లాంట్ నీటి ప్రవాహం ద్వారా టర్బైన్ మరియు జనరేటర్ తిరిగి విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. విద్యార్థులు ఈ ఉత్పత్తి ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించారు



కళాశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ మాట్లాడుతూ థియరీ కి ప్రాక్టికల్ అనుభవం కలిస్తేనే విద్యార్థి సంపూర్ణ ఇంజనీర్‌గా ఎదుగుతాడు అని పరిశ్రమలో జరిగే ప్రాసెస్‌లను తెలుసుకోవడం ద్వారా ఇది భవిష్యత్తులో ఉద్యోగ నియామకాలలో ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు

కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్స్ ద్వారా విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో పరిశ్రమ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని కళాశాల అధికారులు తెలిపారు కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థుల ప్రాక్టికల్ నైపుణ్య అభివృద్ధి కోసం ఇటువంటి ఇండస్ట్రియల్ విజిట్లను తరచుగా నిర్వహిస్తామని తెలిపారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్స్ ద్వారా విద్యార్థులు పుస్తకాలలో ఉన్న సబ్జెక్టుకు తోడుగా ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందవచ్చు అని మాట్లాడుతూ ఇండస్ట్రీ ఎక్స్పోజర్ ద్వారా విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పెంపోందిచ్చుకోవచ్చు అని అన్నారు కళాశాల ఎలక్ట్రికల్ హెడ్ సిహెచ్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యుత్ ఉత్పత్తి పద్ధతులు టర్బైన్ పని విధానం కంట్రోల్ ప్యానెల్ ఆపరేషన్స్ వంటి అంశాలపై అవగాహన పొందారు అని అన్నారు ఈ కార్యక్రమం లో డీన్ అకాడమిక్స్ డాక్టర్ వి సుదర్శన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ఎలక్ట్రికల్ విభాగ అధిపతి సిహెచ్ కృష్ణ ప్రసాద్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి మరియు వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి డాక్టర్ ప్రణతి డాక్టర్ జ్యోతి శ్రీ కుమార్ ఎలక్ట్రికల్ విభాగ అధ్యాపక బృందం హరినాథ్ వసుంధర విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పునర్జన్మ: సి పి ఆర్ పై అవగాహన కార్యక్రమం

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరి




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 13:** ఈరోజు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో జిల్లా మరియు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో "పునర్జన్మ"పేరుతో సిపిఆర్(%జూ=-ఝితీ-ఎఱశీజూబశ్రీఎశీఅఱతీఎ =వంబంఎఱఛ్‌ఆశీఅ%) పైన అవగాహన సదస్సు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఉమా గౌరి ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులకు,సిబ్బందికి, పత్రికా ప్రతినిధులకు, ప్రజావాణి కి వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమం లో జిల్లా డిప్యూటీ కలెక్టర్స్ ఎం ఎస్ ఎస్ భరీర , ఎం ఎస్ మోక్షిత హాజరు అయి,ఈ కార్యక్రమం యొక్క విశిష్టత గురించి, సిపిఆర్ పై అవగాహన లేకపోవడం వల్ల జరిగే ప్రాణ నష్టం గురించి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యం శాఖ అధికారిని శ్రీమతి ఉమా గౌరీ మాట్లాడుతూ పునర్జన్మ వారోత్సవాల్లో భాగంగా వారం రోజులు అన్ని కళాశాలలో, బస్టాండ్,రైల్వే స్టేషన్ వంటి స్థలాలలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం పై ప్రత్యక్షంగా నమూనా ల ద్వారా శిక్షణ పొందిన డాక్టర్లు శ్రవణ్, వినోద్ మరియు శోభన చే అవగాహన కల్పించడం జరిగినది. ప్రోగ్రాం అధికారిని శ్రీమతి మల్లీశ్వరి మాట్లాడుతూ ఈ కార్యక్రమం పై విశిష్టం గా అవగాహనా కల్పించాల్సిన అవసరం చాల ఉన్నందున అన్ని శాఖల అధికారులు,వారి శాఖల సిబ్బందికి శిక్షణ ఇవ్వవలసిందిగా అందుకు అవసరమైన సహకారం వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్స్, సిబ్బంది అందిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు సిబ్బంది,వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రామ్ అధికారులు డా.గీతా, డా. శ్రీదేవి, డా. సత్యవతి, డా. చంద్రకళ, డా. వినోద్,వసంత కుమారి, మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## నవీన్ యాదవ్ ను అభినందించిన మల్లి బాబు యాదవ్

## చిన్న శ్రీశైలం నవీన్ యాదవులను సన్మానించిన మల్లి బాబు యాదవ్



**ఉమ్మడి ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 13** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించబడిన నవీన్ యాదవ్ ను ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తూరు సింహాద్రి యాదవ్ హైదరాబాదులోని వారి స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. యాదవుల ప్రతినిధిగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రికార్డు స్థాయిలో అత్యధిక మెజారిటీతో గెలవాలని యాదవులమంతా రాజకీయాలు పార్టీ లు వర్గాలకుతీతంగా అందుకు సహకరిస్తామని నవీన్ యాదవ్ కు భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ యాదవ్ తండ్రి అయిన చిన్న శ్రీశైలం యాదవ్ ను కూడా కలిశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల వారి పక్షపాతి అని మరొకసారి రుజువైందని, నిరంతరం సామాజిక సేవలో, నిత్యం ప్రజలతో మమేకమై అన్ని వర్గాలతో ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల తో పాటు ముస్లిం మైనార్టీ వాళ్ళతో కూడా సంబంధాలు కలిగిన నవీన్ యాదవ్ కు టికెట్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని హర్షం ప్రకటించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న తరుణంలో బీసీ బిడ్డకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలుపుకుంతున్నట్లు తెలిపారు. 17 వ తారీఖున జరిగే నామినేషన్ కార్యక్రమం కు ఖమ్మం జిల్లా నుండి యాదవులు భారీఎత్తున పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరావు, మొరిమేకల కోటయ్య, తుప్పాతి రవి,రాజు యాదవ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 13 :** ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సంబంధిత సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కారం పరిష్కరించడం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి సంబంధించిన భూ సమస్యను అతి తక్కువ సమయంలో పరిష్కరించినందుకు గాను సంబంధిత గ్రామస్తులు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి మొక్కను అందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులు, మొఖా, సర్వే నెంబర్లు ఇతర పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, ఇందు కొరకు రాజస్వ మండల అధికారి, తహసిల్దార్, ఆర్.ఐ.లతో బృందాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మిస్సింగ్ సర్వే నెంబర్,ప్రాంతాల మార్పు,ప్రభుత్వ భూములు, సాదాబైనమా, అటవీ భూములు, హద్దుల నిర్ధారణ, ఇతర భూములకు సంబంధించి భూ భారతి కార్యక్రమంలో పొందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. భూ వివాదాలపై న్యాయస్థానం కంటే ముందు తమను సంప్రదిస్తే సమగ్ర విచారణ జరిపి అసలైన పట్టదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, న్యాయస్థానాలలో కొనసాగుతున్న భూ వివాదాలకు సంబంధించిన కేసులపై ఎలాంటి చర్యలు తీసుకోబడవని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం అక్టోబర్ 13:** ప్రజల సమస్యలతో సమర్పించిన అర్జీలపై అధికారులు సత్వరమే స్పందించి, వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, డి. విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె. ఎల్ .బి. హరిప్రియలతో కలసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన ఆర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.



ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని , దరఖాస్తుల పై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు సమర్పించారు.

ప్రజలకు ప్రజావాణి నిర్వహణపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారులపై ఉందని ఆయన తెలిపారు. స్వీకరించిన ఆర్జీలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, త్వరగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు.

జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తుల పై అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని, అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తులకుగాను అర్జీదారులకులకు తగు కారణాలు తెలపాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

ఈరోజు ప్రజావాణిలో 81 ఆర్జీలు వచ్చాయని, అందులో ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా, పౌరసరఫరాల శాఖ, ఇతర శాఖలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సమీక్ష




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం అక్టోబర్ 13:** ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై రాష్ట్ర పారదర్శక వ్యవహారాల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

కమిషనర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు సమయానికి సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం తడవకుండా నిల్వ సదుపాయాలు, తూకం యంత్రాలు, రికార్డు పుస్తకాలు మొదలైనవన్నీ కేంద్రాల్లో సిద్ధంగా ఉంచాలని తెలిపారు.అలాగే, రైతులకు తాగునీరు, నీడ, విశ్రాంతి సదుపాయాలు, రవాణా సౌకర్యం వంటి అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. "రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరగాలని అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి" అని కమిషనర్ పేర్కొన్నారు.

మేడ్చల్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ విజేందర్ రెడ్డి పౌర సరఫరాలు అధ్యక్షతన వారి ఆధ్వర్యంలో, జిల్లా పౌర సరఫరా శాఖ జిల్లా మేనేజర్ ఎల్.సుగుణ బాయి, జిల్లా పౌరసఫరాల అధికారి శ్రీమాన్ రెడ్డి, వ్యవసాయ విభాగ అధికారి చంద్రశేఖర్, జిల్లా కోఆపరేటివ్ అధికారి వెంకట్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై

## మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

### పూర్తిగా తగ్గుముఖం పట్టిన సీజనల్ వ్యాధులు గతేడాది కంటే తక్కువగా డెంగీ, మలేరియా, టైఫాయిడ్ కేసులు



రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖాన్ల పనితీరు, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం సెక్రటేరియట్‌లో ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

గత రెండేండ్లతో పోల్చితే, ఈ ఏడాది డెంగీ, మలేరియా, టైఫాయిడ్ తదితర కేసులు గణనీయంగా తగ్గాయని హెల్త్ సెక్రటరీ, డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తూ, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ రవీంద్ర నాయక్ మంత్రికి వివరించారు.

గతేడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకూ చికున్‌గున్యా కేసులు 361 నమోదవగా, ఈ ఏడాది జనవర్ నుంచి సెప్టెంబర్ వరకూ 249 కేసులు మాత్రమే నమోదయ్యాయని వెల్లడించారు.

ఇదే సమయంలో గతేడాది 226 మలేరియా కేసులు నమోదవగా, ఈ ఏడాది 209 కేసులు మాత్రమే వచ్చాయన్నారు.

గతేడాది టైఫాయిడ్ కేసులు 10,149 నమోదవగా, ఈ ఏడాది 4600 మాత్రమే నమోదయ్యాయని అధికారులు వివరించారు.

గతేడాదితో పోలిస్తే డెంగీ కేసులు 2900 తక్కువగా నమోదయ్యాయని అధికారులు తెలిపారు.

ఈ మేరకు అధికారులు మంత్రికి నివేదిక అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల ప్రభావం తక్కువగా ఉండడం అభినందనీయమన్నారు.



మొత్తంగా చూసినప్పుడు కేసులు తక్కువగా ఉన్నప్పటికీ, గ్రేటర్ హైదరాబాద్, మరో నాలుగైదు జిల్లాల్లో స్వల్పంగా కేసులు పెరిగాయని, ఆయా జిల్లాల్లో యాంటిలార్వల్ ఆపరేషన్‌ను విస్తృతం చేయాలన్నారు.

ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయని, ఆయా జిల్లాల్లోని హాస్పిటళ్లలో పనిచేస్తున్న డాక్టర్లు, సిబ్బందిని అప్రమత్తం చేయాలని మంత్రి సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వాతావరణంలో వస్తున్న మార్పులు, ఆ మార్పుల వల్ల ప్రబలే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.

క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేసి, ప్రజలకు అవగాహన కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

వర్షాలు పడుతున్న జిల్లాల్లో ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పర్యటించాలని మంత్రి ఆదేశించారు.

ఇండ్లను పరిశుభ్రంగా ఉంచుకున్నట్టే, ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలను ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఇంట్లో, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని మంత్రి సూచించారు.

ఒకవేళ సీజనల్ వ్యాధుల బారినపడితే, ప్రభుత్వ దవాఖాన్ల వైద్య సేవలను ఉపయోగించుకోవాలని మంత్రి కోరారు.

ప్రభుత్వ దవాఖాన్లలో అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధిపై ప్రతిపక్షాలు రాజకీయం చేయడం తగదు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ రాజన్న ఆలయాన్ని రాజకీయ వేదికగా మార్చరాదని వేములవాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఆలయ అభివృద్ధి పనుల నేపథ్యంలో ఆదివారం రోజున బిజెపి పార్టీ నాయకులు ఆలయం ముందు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను తగలబెట్టడాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా రాజన్న ఆలయం ముందు సోమవారం రోజున వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేయడం తప్పు అంటూ ఆయన ప్రశ్నించారు.

అయితే ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో భక్తులకు దర్శనానికి అనుమతి ఇవ్వకపోవడాన్ని కాంగ్రెస్ శ్రేణులు సమర్థించకపోయినా, ఆలయ అభివృద్ధి మాత్రం నిలిపే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఈ పరిణామాల మధ్య ఆలయ అభివృద్ధిపై రాజకీయ పార్టీల మధ్య వాగ్వివాదం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడ నుండి అయ్యప్పకు మహాపాదయాత్ర ప్రారంభం.

## జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించిన గురుస్వామి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ఆదివారం రోజున వేములవాడ పట్టణంలోని భీమేశ్వర ఆలయం నుండి శబరిమలైకి మహా పాదయాత్రను రాజు గురుస్వామి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ పాదయాత్రలో గుండం సాయి స్వామి, పుత్తూరు వెంకటేశ్వర స్వామి, నరాల రంజిత్ స్వామి, తదితరులు వేములవాడ నుండి మహా పాదయాత్రగా శబరిమలైకి బయలుదేరినారు. వీరు సిద్దిపేట, హైదరాబాద్, కర్నూల్, అనంతపూర్, బెంగళూరు, సేలం మీదుగా శబరిమలై కు మహా పాదయాత్రను 48 రోజులపాటు పాదయాత్ర కొనసాగుతుందని రాజు గురుస్వామి తెలిపారు. ఈ పాదయాత్రలో రాజు, గుండ భూమయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తుల మనోభావాలకి అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

### భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లను ఆలయ ఈవో తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.

సోమవారం రోజున భీమేశ్వర ఆలయంలో తుది దశకు చేరిన అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో రాజన్న ఆలయ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న ఆలయం అభివృద్ధి, విస్తరణ చేపడుతున్న నేపథ్యంలో భక్తులకు స్వామివారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.



రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ భక్తుల వసతులపై ప్రత్యేక దృష్టి సారించి రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

విస్తరణ సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అతి ప్రాచీనమైన అత్యంత విశిష్టత కలిగిన భీమేశ్వర ఆలయంలో భక్తుల దర్శనాలు, అర్జిత సేవలను ఇప్పటికే ప్రారంభం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

రాజన్న ఆలయం బంద్ అనేది అవాస్తవమని, ప్రతినిత్యం రాజన్న ఆలయంలో స్వామివారికి నిత్య పూజలు ఏకాంతంగా జరుగుతాయన్నారు. రాజన్న ఆలయంలో పనులు జరిగే క్రమంలో భీమేశ్వరాలయంలో ప్రత్యేకంగా దర్శనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈవో రమాదేవి, ఈ ఈ రాజేష్, డి ఈ రఘునందన్, ఏ ఈ ఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ఉమేష్ శర్మ, ఆలయ ఇంచార్జ్ స్థానాచారి నవలిగొండ ఉమేష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో సై అంటారు, కేంద్రంలో నై అంటారు ఎందుకు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రోజున సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేస్తున్నందున, బీసీ సాధికారిత సంఘం స్వాగతిస్తుందని, స్థానిక ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో 9 ని జారీచేసి, ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేయడంతో బీసీ వ్యతిరేకులు కుట్రలు, కుతంత్రాలు పన్ని 42% రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకు జారీ చేసిన జీవో 9 చెల్లదని హైకోర్టు లో కేసు వేయగా, రెండు రోజులు హైకోర్టులో విచారణ జరిపిన న్యాయమూర్తులు ఎన్నికల ప్రక్రియ నిమిత్తం జారీ చేసిన 9, 41, 42 జీవోలు చెల్లదని స్టే ఇచ్చిన నేపథ్యంలో, న్యాయాన్నిపుణుల సూచనల మేరకు సుప్రీంకోర్టులో సోమవారం రోజున పిటిషన్ దాఖలు నిర్ణయం తీసుకోవడంతో బీసీ వర్గాల్లో మళ్ళీ ఏమి జరుగుతుందోనన్న చర్చ ప్రారంభమైందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిసి సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ అన్నారు.

42% రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపిన రెండు బీసీ బిల్లులు ఆమోదం పొందక పెండింగ్లో ఉండడం, పంచాయతీరాజ్ 2018 చట్టాన్ని, పురపాలక చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ తీసి గవర్నర్ ఆమోదం కై పంపిన ఆర్డినెన్స్ బిల్లులు పెండింగ్లో ఉండడంతో, చివరగా సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్లు మించ రాదు అని ఉన్న కోర్టు నిబంధనలను సవరిస్తూ, రాష్ట్ర జనాభాలో బీసీలు 56.33% ఉన్నందున ప్రత్యేక జీవో 9 జారీ చేసి 42% రిజర్వేషన్లు కల్పిస్తూ, ఎన్నికలకు షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేయడంతో బీసీ వ్యతిరేకులు జీవో 9 చట్ట విరుద్ధమని కోర్టు ద్వారా స్టే ఇప్పించడంతో, ఎన్నికలు నిలిచిపోయి బీసీ వర్గాలు తీవ్ర నిరాశ నిస్పృహ ఏర్పడిందని పొలాస నరేందర్ అన్నారు.

హైకోర్టు 42 శాతం రిజర్వేషన్లపై స్టే విధించడంతో, సోమవారం రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనున్నందున మళ్లీ బీసీ వర్గాల్లో ఉత్కంఠ ప్రారంభమైందని, రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఎలా స్పందిస్తుందో అని బీసీ వర్గాల్లో ఆలోచన మొదలైందని, న్యాయ పోరాటం కోర్టులో చేస్తూనే కేంద్రంతో రాజకీయ పోరాటం చేయాలని, అఖిలపక్ష భేటీ, బీసీ జేఏసీ ఏర్పాటు చేసి రిజర్వేషన్ల సాధన సమితి పేరిట కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ, బండి సంజయ్ కుమార్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు మాట్లాడరెందుకని, రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లుకు సై అని, కేంద్రంలో నై అనడం విడ్డూరంగా ఉందని, బీసీ వ్యతిరేకులు బీసీలపై పగబట్టి కోర్టును ఆశ్రయించి 42 శాతం బీసీ రిజర్వేషన్లపై స్టే తెచ్చి, బీసీ బిడ్డల నోటికాడ ముద్దను ఎగ కొట్టారని, అందుకు నిరసనగా బీసీ రిజర్వేషన్ల సాధనకై ఈ నెల 18న రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని నరేందర్ పేర్కొన్నారు. ఇట్టి బందుకు తెలంగాణ రాష్ట్రంలోని బీసీ లందరూ సమైక్యంగా ముందుకు వచ్చి బందును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com